జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 23, అక్టోబర్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## నేటి నుంచి అరకులో ఎయిర్ బెలూన్స్



**అరకు,మహానాడు:** శీతాకాలం వచ్చిందంటే.. అరకు అందాలు కనువిందు చేస్తాయి. ఆ ప్రకృతి సుందర దృశ్యాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఈ సందర్భంగా అరకు లోయ సందర్శకులకు ప్రభుత్వం సూపర్ గుడ్ న్యూస్ చెప్పింది. అరకు అందాలను ఆకాశం నుంచి వీక్షించేందుకు హాట్ ఎయిర్ బెలూన్స్ను అందు బాటులోకి తీసుకొచ్చింది. నేటి నుంచి పద్మావతి గార్డెన్స్లో పర్యాటకులకు హాట్ ఎయిర్ బెలున్స్ అందుబాటులో ఉండనున్నాయి.

‘షేర్’ ఫ్యామిలో షేర్ల ఫైట్

# తల్లి, చెల్లిని కోర్టుకీడ్చిన జగన్








- నా షేర్లు నాకు ఇచ్చేయాలంటూ ఎన్సీఎల్టీలో పిటిషన్
- తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలకు జగన్, భారతీరెడ్డి ఇచ్చిన షేర్లు రద్దు చేయాలని వినతి
- సరస్వతీ పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, షర్మిల, విజయమ్మను పార్టీగా చేసిన జగన్, భారతీరెడ్డి
- తల్లి,చెల్లికి ప్రేమతో షేర్లు ఇస్తే వారు తనను విమర్శించారని పిటిషన్
- చెల్లి తనను ఎన్నికల్లో తిట్టిందని, రాజకీయంగా అప్రతిష్టపాలుచేసిందని ఆవేదన
- అందుకే తల్లి విజయమ్మ,చెల్లి షర్మిలకి ఇచ్చిన షేర్లు రద్దు చేసి, తమకు ఇవ్వాలంటూ కోర్టుకెక్కిన భార్యాభర్తలు
- 8న హైదరాబాద్ ఎన్సీఎల్టీలో విచారణకు రానున్న జగన్-భారతీరెడ్డి పిటిషన్
- బయటపడిన ‘పులివెందుల’ ఎదుగూరి సందింటి కుటుంబ పంచాయతీ
- షర్మిలతో రాయబారం వార్తలు ఉత్తిదేనని తేలిన వైనం
- తల్లి, చెల్లితో జగడానికే జగన్ దంపతులు జై
- ‘మహానాడు’ ప్రత్యేక కథనం

( మార్తి సుబ్రహ్మణ్యం)

దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఆయన అభిమానులు.. మిత్రులు.. సహచరులు.. అనుచరులు.. ‘షేర్’ అని సగర్వంగా పిలుచుకుంటారు. ఎందుకంటే ఆయన తత్వం అలాంటిది. అయనకు తన పిల్లలంటే వల్లమాలిన ప్రేమ. కుమార్తె పాప.. అంటే షర్మిల.. వల్లమాలిన ప్రాణం.జగన్ కంటే షర్మిలంటేనే ఎక్కువ ఇష్టం. ఆయన బతికుండగనే వారసుల కోసం, పరాయి రాష్ట్రాల్లో పవర్ ప్రాజెక్టులు పెట్టించారు. టీడీపీని సమర్ధించి, తనను వ్యతిరేకించే ఈనాడు-ఆంధ్రజ్యోతిని ఎదుర్కొనేందుకు, సాక్షి పత్రిక-చానెల్‌ను తాను మేళ్లు చేసిన వారి డబ్బులతో ప్రారంభించారు.

అలాంటి ‘షేర్’ కుటుంబంలో ‘షేర్ల ముసలం’ పుట్టి.. పైసల పంచాయతీ వస్తుందని ఎవరైనా ఊహించగలరా? చివరాఖరకు తన భార్యను కన్న కొడుకే షేర్ల కోసం కోర్టుకు ఈడుస్తారని, ఆ ‘షేర్’ ఎందుకు ఊహిస్తుంది? షేర్ల రూపంలో వచ్చే డబ్బుల కోసం.. తన రక్తం పంచుకుపుట్టిన కన్న కొడుకే, కోడలితో కలసి.. తన భార్యాబిడ్డను, కోర్టుకు ఈడుస్తారని తెలిసిన ఆ పెద్దాయన గుండె, బతికుంటే పగిలిపోదా?

కురిపించే తమ జగనన్నలో, చెల్లి షేర్లు కూడా లాక్కునే టక్కుటమార విద్యలున్నాయని తెలిసిన అదే అక్కచెల్లెమ్మలు, జగనన్నను ఇకపై అభిమానించే సాహసం చేయగలరా? ఏతావతా ఇది వైసీపీకి మహిళలసెంటి‘మంట’! ఇదే ఈనెల 8న హైదరాబాద్ ఎన్సీఎల్టీ బెంచి కెక్కనున్న.. పులివెందుల ‘ఎదుగూరు సందింటి’ వారి ‘ఫ్యామిలీవార్’.

ఏ అన్నయినా తల్లి-చెల్లిని కంటికి రెప్పలా కాపాడుకుంటారు. వారికి కష్టం వస్తే వాళ్ల కాళ్లకు ముళ్లవుతారు. ఇంటి ఆడపడచుకు ఆపద వస్తే తన ఆస్తి పంచుతారు. కానీ సీఎంగా ‘రివర్స్ టెండర్’కు అలవాటుపడ్డ జగన్ మాత్రం. అలవాటు ప్రకారం జీవితంలోనూ రివర్స్ పద్ధతి ఫాలో అవుతున్నారు. తల్లి-చెల్లికిచ్చిన ఆస్తులు కూడా కోర్టుకెక్కి మరీ లాగేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంటే చరిత్రలో జగన్ ‘చెల్లెమ్మ ఆస్తులు లాగేసుకునే ‘ఆధునిక అన్నయ్య’గా ఆవిష్కరించబోతున్నారన్నమాట.

GREEN ENERGY SARASWATHI POWERS AND INDUSTRIES

ఇది తెలిసి పెద్దాయనను తమ గుండెల్లో పెట్టుకుని పూజిస్తూ, ఆ ప్రేమను జగన్‌పై కొనసాగిస్తున్న లక్షలాదిమంది రాజన్న అభిమానులు, ఇకపై జగన్‌ను మనస్ఫూర్తిగా ప్రేమించగలరా? ఆయన అడుగులో అడుగు వేయగలరా? తల్లినే కోర్టును ఈడ్చిన కొడుకుగా ముద్రపడ్డ జగనన్నను, మహిళలు ఇకపై తన కొడుకుగా చూడగలరా?

నా అక్కచెల్లెమ్మలంటూ..టన్నులకొద్దీ ప్రేమ

నా అక్కచెల్లెమ్మలు, నా తల్లులూ అంటూ దీర్ఘాలు తీసి.. వారిపై టన్నుల కొద్దీ ప్రేమాభిమానాలు చూపే వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌కు, అసలు సొంత తల్లి-చెల్లి అంటే ఏమాత్రం ప్రేమ లేదని విస్పష్టంగా తేలిపోయింది. స్వయంగా ఆయన సంతకంతో 68 పేజీలతో ఒకటి.. 70 పేజీలతో మరొకటి హైదరాబాద్ ఎన్సీఎల్టీ కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో, తల్లి-చెల్లికి తాను గతంలో ఇచ్చిన షేర్లను రద్దు చేసి, వాటిని తనకు-తన భార్య భారతీరెడ్డికి బదలాయించాలన్న వాదనతో, జగన్ మరోసారి మహిళ సెంటి‘మంట’ను మిగతా.. 3లో

- ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో డ్రోన్ హబ్ కోసం 300 ఎకరాలు కేటాయిస్తాం
- రాష్ట్రంలో 35 వేల మంది డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వాలన్నది మా లక్ష్యం
- నాలెడ్జ్ ఎకానమీలో డ్రోన్ సదస్సు గేమ్ ఛేంజర్.
- డేటా సరికొత్త సంపద. ఏఐ, మెషీన్ లెర్నింగ్‌లతో అనుసంధానంతో విప్లవాత్మక మార్పులు.
- నిపుణులు, పారిశ్రామిక వేత్తల సూచనలు తీసుకొని 15 రోజుల్లోనే డ్రోన్ పాలసీని ఆవిష్కరిస్తాం.
- 2047 నాటికి ఒక కుటుంబం...ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్నది నా అభిమతం.
- అమరావతి డ్రోన్ సదస్సులో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

# దేశ డ్రోన్ రాజధానిగా ఏపీ






**అమరావతి,మహానాడు:** ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి డ్రోన్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని.. ఇది భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీలో గేమ్ ఛేంజర్ అని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అన్నారు.

మంగళవారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్స్‌లో కేంద్ర పౌర విమానయాన శాఖ, ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అమరావతి డ్రోన్ సమ్మిట్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి తదితరులతో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ...1995లో నేను ఐటీ విధానం గురించి మాట్లాడితే ఆరోజు ఆ మాటలు కొందరికి అర్థం కాలేదని.. సీఎంగా బాధ్యతలు చేపట్టాక ఐటీ రంగాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకుని పెద్ద ఎత్తున ప్రమోట్ చేసినట్లు తెలిపారు. బెంగళూరులో ఉన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అక్కడ ఐటీ కంపెనీల ఏర్పాటుకు గతంలో పరిస్థితులు అనుకూలంగా ఉండేవని.. తాను వివిధ ఐటీ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి హైదరాబాద్‌కు ఐటీ పరిశ్రమలు తెచ్చేందుకు కృషిచేశానన్నారు. వాటి ఫలితమే నేడు హైదరాబాద్ ఐటీ రంగంలో అభివృద్ధి పథంలో నడుస్తోందని తెలిపారు. పీపీపీ విధానంలో హైటెక్ సిటీని నిర్మించినట్లు తెలిపారు. ఆ సమయంలో అమెరికాలో 15 రోజులు

# లా...? జర్నలిజమా?

## ఏదో ఒక్క వృత్తే ఎంచుకోండి!

- న్యాయవాది.. జర్నలిస్టుగా ఎలా పనిచేస్తారు? ఒప్పుకోం...
- తేల్చిచెప్పిన సుప్రీంకోర్టు!



**న్యూఢిల్లీ,మహానాడు:** లా ప్రాక్టీస్ చేస్తున్న వారు జర్నలిస్టు వృత్తిలో ఉండడాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. ఈ తరహా ద్వంద్వ పాత్రలకు తాము అనుమతించమని తేల్చిచెప్పింది. ఓ కేసు విచారణలో భాగంగా ఓ న్యాయవాది ఫ్రీలాన్స్ జర్నలిజం చేస్తున్నారని గుర్తించిన సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. అనంతరం ఈ వ్యవహారంపై స్పందించాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు నోటీసులు సైతం ఇచ్చింది.

### లా చేస్తూ జర్నలిస్ట్‌గా ఉండకూడదు..!


భారతీయ జనతా పార్టీ(బీజేపీ) మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ పై న్యాయవాది మహ్మద్ కమ్రాన్ వేసిన పిటిషన్ పై జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ ఏజీ మసిహ్లాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఈ విచారణలో భాగంగా, న్యాయవాది కమ్రాన్- ఒక ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా కూడా పనిచేస్తున్నట్టు మిగతా.. 3లో



# తెలంగాణలో స్లీపర్ సెల్స్

- రోహింగ్యాల అక్రమంగా వలస
- కేంద్ర ఏజెన్సీలు హెచ్చరించినా నివారించలేదు
- కాంగ్రెస్ పార్టీది నీచమైన కల్చర్
- మత కలహాలు సృష్టించిన పార్టీ కాంగ్రెస్
- బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్,మహానాడు:** హిందూ ప్రజల పట్ల, సంస్థల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వేషభావనతో ఉన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీది ఒకటే కల్చర్. కాంగ్రెస్ ప్రభుత్వంలో మత విద్వేషాలు సృష్టించే వారిని ఏనాడు నియంత్రించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మతోన్మాదులకు షెల్టర్ ఇస్తూ వారిని పెంచిపోషిస్తున్నా నియంత్రించే ప్రయత్నం చేయలేదు. హిందూ ఆలయాలపై దాడులకు పాల్పడిన విషయంలో ప్రశ్నిస్తున్న వారిపై, సంఘవిద్రోహశక్తులుగా, మతోన్మాదులుగా, దుర్మార్గులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు. కాంగ్రెస్ పార్టీది నీచమైన కల్చర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులను మార్చాలన్నా కూడా మత కలహాలు సృష్టించిన పార్టీ కాంగ్రెస్. మిగతా.. 3లో



06

సర్టిఫికెట్ల కష్టాలకు టాటా.. వాట్సప్‌లో ఇస్తుంది మెటా!




07

రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై చంద్రబాబు సమీక్ష



07

టిడ్కో ఇళ్లపై ప్రశ్నించినందుకు దోపిడీ చేయించిన భీమవరం మాజీ ఎమ్మెల్యే



విదేశీ నుంచి

# స్వదేశీ చేతుల్లోకి ధరణి

- ధరణి నిర్వహణను ఎన్.ఐ.సికి అప్పగిస్తూ ఉత్వర్వులు
- త్వరలో ధరణి సమస్యలనుంచి పూర్తిగా మిముక్తి కల్పిస్తాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,మహానాడు:** ఇప్పటి వరకు విదేశీ సంస్థ టెర్రాసిస్ చేతిలో ఉన్న ధరణి నిర్వహణా బాధ్యతను స్వదేశీ సంస్థ ఎన్. ఐ. సికి అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

డిసెంబర్ 1 వతేదీ నుంచి తెలంగాణలో భూ రికార్డుల నిర్వహణా బాధ్యతను జాతీయ సమాచార సంస్థ (ఎన్ఐసి ) నిర్వహిస్తుందని ఈ మేరకు ఉత్వర్వులు జారీ చేయడం జరిగిందని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి గారు వెల్లడించారు. త్వరలో ధరణి సమస్యల నుంచి ప్రజలకు పూర్తి విముక్తి కల్పిస్తామని వెల్లడించారు.

ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం లోని పెద్దలు ఎలాంటి ముందు చూపు లేకుండా హడావుడిగా తొందరపాటు నిర్ణయాలతో మిగతా.. 3లో

కృష్ణమ్మ నడిబొడ్డున

# డ్రోన్ షో అద్భుత ప్రదర్శన

- 5,500 డ్రోన్లతో వినీలాకాశంలో అద్భుత కనువిందు చేసిన డ్రోన్ షో
- ప్రదర్శనను తిలకించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెం నాయుడు, బిసి జనార్దన్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాసరావు
- ఐదు ప్రపంచ రికార్డులను నెలకొల్పిన ప్రదర్శన
- ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- కార్యక్రమాన్ని ఆద్యాంతం ఆస్వాదించిన సందర్శకులు

**విజయవాడ,మహానాడు:** మంగళవారం రాత్రి విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద 5,500 డ్రోన్లతో ప్రదర్శించిన డ్రోన్ షో వినీలాకాశంలో అద్భుత కనువిందు చేసింది. మిగతా.. 3లో



డిజిటల్ న్యూస్ పేపర్ బుధవారం 23, అక్టోబర్ 2024

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## డిజిటల్ మీడియాలో ..


# జయహో "మహానాడు"

# 2,31,936

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మూర్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో



జనం గుండె చప్పుడు
# మహానాడు
3
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 23, అక్టోబర్ 2024 ||

కాకినాడ జిల్లా, నాయకంపల్లి గ్రామంలో నవంబర్ 26వ తేదీన జరుగు అతిపెద్ద అగ్నిహోత్రుని ఆలయ శంకుస్థాపనకు విచ్చేయాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని శృంగేరి పీఠం ఆంధ్ర-తెలంగాణ ప్రతినిధి బంగారయ్య శర్మ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. అనంతరం గోకరం ఆటో యూనియన్ అందించిన రూ. 88 వేల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నిమిత్తం సీఎంకు జ్యోతుల నెహ్రూ అందజేశారు. అలాగే జై ద్వారకా పోస్టర్ ప్రచార కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టీడీ జనార్దన్, మాజీ ఎమ్మెల్సీ, చైతన్య విద్యాసంస్థల అధినేత చైతన్యరాజు





## కృష్ణమ్మ నడిబొడ్డున
# డ్రోన్ షో అద్భుత ప్రదర్శన

మొదటి పేజీ తరువాయి..

నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రదర్శనను తిలకించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు, రాష్ట్ర రోడ్లు భవనాల మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, సూక్ష్మ, చిన్న మధ్య తరహా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యమంత్రితో కలిసి ప్రదర్శనను తిలకించారు.

భారతదేశ మొదటి వైమానిక తపాలా, విమానయానం, గౌతమ బుద్ధుడు, భూగోళం మీద భారతదేశం, వివిధ రంగాలలో డ్రోన్ల వినియోగం, అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ లోగో, త్రివర్ణ పతాకం ఈ డ్రోన్ల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనతో సందర్శకులు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. డ్రోన్ షో ను ఆద్యంతం ఆస్వాదించి ప్రదర్శనను తమ సెల్ ఫోన్లలో బంధించారు.

కృష్ణమ్మ నడిబొడ్డున ప్రదర్శించిన ఈ డ్రోన్ షో 5 ప్రపంచ రికార్డులను నెలకొల్పినట్లు గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు అందించారు.

ఈ ప్రదర్శనకు ముందు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శాస్త్రీయ నృత్యం, ఆక్రోబయోటిక్ ప్రదర్శన, కియోరి బృందం బ్యాండ్ ప్రదర్శన అమితంగా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన వరాహ రూపం.., బొమ్మ బొమ్మ తై తై.., అయిగిరి నందిని మహిషాసుర మర్దిని.., శంభో శివ శివ శంభో.. వంటి భక్తి గీతాలు, ఘల్లు ఘల్లు జోడెడ్లు వంటి తందనాన తానా వంటి జానపద నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే మన దేశాన్ని డ్రోన్ హబ్ గా తయారు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచనకు తొలి అడుగుగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆలోచన చేసి ఆ దిశగా అడుగులు వేయడం శుభ పరిణామం అన్నారు.

దేశంలోనే మన రాష్ట్రాన్ని డ్రోన్ కేంద్రంగా తయారు చేసేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. డ్రోన్ ఒక యంత్రం కాదని యంత్ర శక్తిని, ఆ శక్తిని సద్వినియోగం చేసుకొని వ్యవసాయ పరంగా రైతులకు, శాంతిభద్రతల పరంగా పోలీస్ వ్యవస్థకు పాలనకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి ఆలోచన చేశారన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఇటువంటి కార్యక్రమం నిర్వహించ లేదని దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో ఇటువంటి సమ్మిట్ నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు.

ఐటీ హబ్‌గా మన రాష్ట్రం నుండి యువత ప్రపంచ దేశాల్లో ఖ్యాతి పొందుతున్నారన్నారు. అమరావతిలో 300 ఎకరాలు డ్రోన్ సిటీ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని, ఆ కేంద్రంలో డ్రోన్ సర్టిఫికేషన్ ఫెసిలిటేషన్ ఏర్పాటుకు మినిస్టర్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ సహకరిస్తుందన్నారు.

అలాగే అక్కడ మ్యానుఫ్యాక్చరింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఇన్నోవేషన్ సెంటర్ తదితర హబ్స్ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. అతి పెద్ద డ్రోన్ షో నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం పొందడం గర్వంగా ఉందని కేంద్రమంత్రి కే రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్, డ్రోన్ కార్పొరేషన్ చైర్మన్ అండ్ ఎండి కే దినేష్ కుమార్, ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ నిధి మీనా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యాన్చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ నుంచి స్వదేశీ చేతుల్లోకి ధరణి

మొదటి పేజీ తరువాయి..

తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. అప్పట్లో బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు తెలంగాణకు చెందిన 1.56 కోట్ల ఎకరాల భూమిని టెర్రాసిస్ అనే విదేశీ కంపెనీకి తాకట్టు పెట్టారని . ఒరిస్సా రాష్ట్రంలో ఈ సంస్థ పనిచేసి విఫలమైంది. ఇటువంటి సంస్థకు కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పెద్దలు కట్టబెట్టినట్లు మంత్రి పొంగులేటి దుయ్యబట్టారు. లక్షలాది రైతుల లకు చెందిన కోట్లాది ఎకరాల వ్యవసాయ భూములను లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూములను గత బారాస ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రెవిన్యూ శాఖ మంత్రి అయినా కేసీఆర్ ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ ఏకపక్షంగా యదేచ్చగా విదేశీ కంపెనీలకు అప్పగించగా ఐదేళ్లపాటు ధరణి పోర్టల్ రైతులను నానా ఇబ్బందులు పెట్టింది

ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం ధరణి పోర్టల్ విదేశీ కంపెనీల చేతుల్లో నుంచి ప్రభుత్వం చేతిలోకి తీసుకుంటుందని కాంగ్రెస్ చెప్పిన ప్రకారం కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసికి ఇవ్వడం అయినది తద్వారా 71, 00,000 ఖాతాల రైతుల భూములకు పూర్తి రక్షణ లభించినట్లయింది. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తాము ఎన్నికల ప్రణాళికలో ధరణి పోర్టల్ ప్రక్షాళన చేపడతామని ప్రకటించి ప్రజల అభిమానాన్ని చూరగొన్నామని తెలిపారు. ఇచ్చిన మాట మేరకు విదేశీ కంపెనీ చేతుల్లో ఉన్న తెలంగాణ భూములను కాపాడుకోవడానికి, ఆ కంపెనీ రద్దుకు నిర్ణయించామని మంత్రి తెలిపారు. ధరణి నిర్వహణా బాధ్యతను మార్చడం వలన రాష్ట్రంలోని లక్షలాది కుటంబాలు సమస్యలు ,ఇబ్బందుల నుంచి బయటపడతాయని , అందరి భూ సమస్యలకు చక్కని పరిష్కారాలు త్వరలో లభిస్తాయని మంత్రి పొంగులేటి వివరించారు. 2020 అక్టోబర్ లో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ దారితప్పి లోపభూయిష్టంగా మారి ప్రజానీకానికి శాపంగా మారిందన్నారు. ధరణి పేరుతో జరిగినా దగా వల్ల తెలంగాణా సమాజం తీవ్రంగా నష్టపోయిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను సమాధి చేసిందని మంత్రి ఆరోపించారు. ఆ నాటి ప్రభుత్వ పెద్దల దాష్టీకానికి ప్రజలు అనుభవించిన బాధలు అన్నీ ఇన్నీకావని, కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి చరమగీతం పాడుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# లా..? జర్నలిజమా? ఏదో ఒక్క వృత్తే ఎంచుకోండి!

మొదటి పేజీ తరువాయి..

ధర్మాసనానికి తెలిసింది. దీనిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. బార్ కౌన్సిల్ రూల్స్ ప్రకారం.. లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్న వారు ఇతర వృత్తుల్లో ఉండకూడదు. లాయర్ అయినా అవ్వాలి లేదా జర్నలిస్ట్ అయినా అవ్వాలి. ద్వంద్వ పాత్రలను ఒప్పుకోం. ఇది ఎంతో గొప్ప వృత్తి. ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ అని అతను చెప్పుకోకూడదు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అయితే, సుప్రీంకోర్టు క్రమాన్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇది మొదటిసారి కాదు! లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్న క్రమాన్ ఫ్రీలాన్స్ జర్నలిజం చేస్తుండటంపై బార్ కౌన్సిల్తో పాటు యూపీ బార్ కౌన్సిల్‌కి సుప్రీంకోర్టు పలు ఆదేశాలిచ్చింది.

# తల్లి, చెల్లిని కోర్టుకీడ్చిన జగన్

మొదటి పేజీ తరువాయి..

ఎదుర్కోనున్నారు.

ఇక పులివెందుల ‘ఎదుగూరి సందింటి’ వారి ఫ్యామిలీ పంచాయతీకి వెళదాం..


గ్రంధి ఈశ్వరరావు, గ్రంధి శశికళ, గ్రంధి సతీష్ స్థాపించిన సరస్వతీ పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను.. ఎంతో కష్టపడి ఈ స్థాయికి తీసుకువచ్చామని, ఆ కంపెనీ ఎదుగుదలలో తమ కష్టం ఉందని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఆయన భార్య భారతీరెడ్డి, క్లాసిక్ రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ కలసి, 3-9-2024లో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ హైదరాబాద్ బెంచిలో వేసిన పిటిషన్‌లో వెల్లడించారు.

అందులో సరస్వతీ పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, చెల్లి వైఎస్ షర్మిలారెడ్డి, తల్లి విజయా రాజశేఖర్‌రెడ్డి, చాగరి జనార్దన్‌రెడ్డి, కేతిరెడ్డి యశ్వంత్‌రెడ్డిని ఒకటి, రెండు, మూడు, మూడు, నాలుగు, ఐదవ పార్టీగా పేర్కొంటూ పిటిషన్ వేశారు.

కరిగిపోయింది కాబట్టి, తనను చెల్లి రాజకీయంగా వ్యతిరేకించింది కాబట్టి.. గిఫ్ట్‌డీడ్, ఎంఓయు చేసుకున్నప్పటికీ.. చెల్లికి చిల్లిగవ్వ కూడా ఇచ్చేది లేదని, తన పిటిషన్‌లో జగన్ ఖరాఖండీగా స్పష్టం చేశారు.

అందువల్ల ఎన్‌సీఎల్‌టీ వారు తమకు 51 శాతం షేర్లు డిక్లేర్ చేయాలని కోరిన జగన్.. ఆ మేరకు 6-72024న వారికి ట్రాన్స్‌ఫర్ అయిన షేర్లను గుర్తించకుండా రద్దు చేయాలని అభ్యర్ధించారు. కాగా భారతీరెడ్డి నుంచి ఇచ్చిన 40 లక్షల 50 వేల షేర్లను కూడా, అదే తేదీన రద్దు చేయాలని జగన్ అభ్యర్ధించారు. భీమిశెట్టి రమేష్ నుంచి విజయమ్మకు ఇచ్చిన, 12 లక్షల షేర్లు రద్దు చేయాలని కోరారు.

అంటే తల్లి విజయమ్మ-త ల్లి షర్మిలమ్మకు, తాను ఇస్తానన్న షేర్లలో నయాపైసా ఇచ్చేది లేదని జగన్ స్పష్టం చేసినట్లు అర్ధమవుతుంది. పైగా తాము ఒప్పందం చేసుకున్న షేర్లను రద్దు చేసి, ఆ షేర్లు కూడా తనకు-తన భార్య భారతీరెడ్డికి బదలాయించాలని కోర్టుకెక్కినట్లు, ఆయన వేసిన పిటిషన్ స్పష్టం చేస్తోంది. కాగా సరస్వతీ పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్


5. It is humbly submitted that during the lifetime of Late Yeduguri Sandinti Rajasekhara Reddy, all the properties purchased by him or properties that were ancestral in nature, were fairly and equitably settled amongst the legal heirs of Late Yeduguri Sandinti Rajasekhara Reddy i.e. Petitioner no. 1 and Respondent no. 2 herein who are children of Late Yeduguri Sandinti Rajasekhara Reddy and Respondent no. 3 herein.

6. It is humbly submitted that in addition to the inherited properties, Petitioner no. 1 herein in his individual capacity and with his own efforts and investments has built up a few businesses. Purely out of love and affection, Petitioner no. 1 herein harboured an intention to transfer certain properties held by Petitioner no. 1 to Respondent no. 2 herein at a future date. On account of the said intention, Petitioner no. 1 herein entered into an MOU dated 31/08/2019 with Respondent no. 2 herein, manifesting an intention of Petitioner no. 1 herein to transfer on a future date certain properties and shares held by Petitioner no. 1 and 2 and their related companies in favor of Respondent no. 2 herein unrelated to any consideration and purely out of love and affection. The subject shares recorded in the said MOU includes the shares held by Petitioner nos. 1 and 2 in Respondent no. 1 Company.

15. It is humbly submitted with regard to the above facts that the Respondent no. 2 herein, without gratitude and without regard to the well-being of the Petitioner no. 1 conducted series of actions that been deeply hurt Petitioner no. 1. Respondent no. 2 herein has also made several untrue and false statements publicly and also conducted actions that have not only been politically opposed

(17)

to Petitioner no. 1 herein but are also blatantly untrue and have caused deep personal disrepute to Petitioner no. 1. The actions of Respondent no. 2 herein have strained the relationship between the siblings and have further resulted in melting down of all the love and affection the brother had for his sister i.e. Petitioner no. 1 had for Respondent no. 2, especially so when uncharitable aspersions were being made at a personal level which are politically motivated. Petitioner no. 1 being immensely agonized by the turn of events and having realized that there is no love left between the two siblings decided not to proceed with his expression of intent to transfer the shares/ properties as envisaged under

27. It is humbly submitted that belying the trust, specific understanding and contrary to the legal advice tendered which was shared by Petitioner no. 1 herein with Respondent no. 2 herein formally and informally at different points in time, Respondent no. 2 herein in a deceitful manner went ahead and implemented the share transfer without the share transfer forms being signed by the Petitioners herein or without handing over the share certificates by the Petitioners and without the order being passed in the ongoing litigations which has created potential legal complications for Petitioner no. 1 herein.

(22)

28. Petitioner no. 1 herein no longer has any intent to proceed with the expression of intent and act upon the original intent as expressed in the MOU's, Gift deeds and Share Purchase Agreements. It is further submitted that Petitioner no. 1 herein shall no longer be bound by the declaration of his intent which was originally

36. In view of the above, the Petitioners herein most humbly submit that in the interest of the justice, the Hon'ble Tribunal may be pleased to pass an order for nullifying the illegal transfer of the following shares dated 06/07/2024 from Petitioners to Respondent No. 3 and 4 and to direct Respondent no. 1 Company to rectify the register of members by reinstating the names of the Petitioners herein as the shareholders holding 74,26,294, 40,50,000 and 12,00,000 Equity

(25)

shares respectively and by mentioning the correct shareholding of the Respondent no. 3 herein in the Respondent no. 1 Company as 1,21,74,207 and removing the name of Respondent no. 4 herein from the register of members and the shareholding of the Respondent no. 1 shall be rectified as below.

తాను-తన భార్య భారతీరెడ్డి.. తన చెల్లి షర్మిలారెడ్డికి ప్రేమ-వాత్సల్యంతో తమ షేర్లు ఇస్తామని 31-8-2019లో ఒక ఒప్పందం (ఎంఓయు) చేసుకున్నారు. అయితే తమ ఆస్తులకు సంబంధించిన కేసులు ఈడీలో ఉన్నందున, అవి ముగిసిన తర్వాత మాత్రమే తాను చెప్పిన షేర్లు ఇస్తానని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే దానిపై2-12-2019న హైకోర్టులో ఈడీ ప్రొసీడింగ్స్ స్టేటస్‌కో వచ్చినట్లు జగన్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

తల్లి విజయమ్మకు తన షేర్లు ఇచ్చానని, చెల్లికి ఇవ్వాల్సిన షేర్లు కూడా తల్లిపేరుమీదే పెట్టాలంటూ, జగన్-భారతీరెడ్డి కలసి గిఫ్ట్‌డీడ్ రిజిస్టర్ చేసినట్లు ఎన్సీఎల్టీకి వివరించారు. 23-7-20121న తల్లి విజయమ్మ నుంచి జగన్ తిరిగి షేర్లు కొనినట్లు పేర్కొన్నారు.

అయితే తాను చెల్లి షర్మిలారెడ్డికి, ఎంతో అభిమానం-ప్రేమ వాత్సల్యంతో షేర్లు ఇచ్చినప్పటికీ.. ఆమె తనను దూషించిందని, అకారణమైన ఆరోపణలు చేయడంతో, తాను మనస్తాపానికి గురయ్యానని తన పిటిషన్‌లో ఆవేదన వ్యక్తం చేశారు.అందులో మోసగత్తె అన్న పదం వాడటం ప్రస్తావనార్హం.

కాబట్టి ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం.. తన షేర్లు తన చెల్లి షర్మిలకు ఇవ్వాలనుకోవడం లేదని స్పష్టం చేశారు. తన ప్రేమ

లిమిటెడ్ షేర్ క్యాపిటల్ ( కంపెనీ పెయిడప్ క్యాపిటల్) మొత్తం 32 కోట్ల రూపాయలు కాగా, 2022లో నెట్‌ప్రాఫిట్ పదకొండున్నర కోట్లుగా పేర్కొన్నారు. సీఎంగా ఉన్నప్పుడు తాను ఇంటికి పెద్ద కొడుకునని, అక్కాచెల్లమ్మలకు సోదరుడినని మైకులుగలకొట్టిన జగన్.. అసలు తన సొంత తల్లి-చెల్లికే చిల్లిగవ్వ ఇచ్చేది లేదంటూ, వారిపైనే కోర్టుకెక్కడంతో ఇప్పటివరకూ ఆయనను గుడ్డిగా అభిమానిస్తున్న వారు, అమితంగా ఆరాధిస్తున్న మహిళలు.. 8న విచారణకు రానున్న ఈ కేసు తర్వాత.. జగన్ తీరు పట్ల ఎలా స్పందిస్తారో చూడాలి.

కాగా.. చెల్లి షర్మిలతో అన్న జగన్ రాయబారం నిర్వహిస్తున్నారంటూ.. ఇటీవలి కాలంలో వస్తున్న వార్తలు ఉత్తిదేనని, తాజా కేసుతో స్పష్టమయింది. కాంగ్రెస్‌లో చేరేందుకు జగన్, తన చెల్లితో మాట్లాడుతున్నారని, ఆమేరకు తన ఆస్తి పంచాయతీని కూడా సెటిల్ చేసుకుంటున్నట్లు కథనాలు వెలువడ్డాయి. దానితో న్యూస్‌చానెల్స్ దానిపై, చర్చకు తెరలేపాయి.

అయితే.. ఒకవైపు తల్లి-చెల్లితో జగడానికి సిద్ధపడుతున్న జగన్, మళ్లీ చెల్లి షర్మిలతో రాయబారం ఎలా చేస్తారన్నది ప్రశ్న. తమకు ఇచ్చిన షేర్లు లాక్కొనేందుకు కోర్టు ద్వారా ప్రయత్నిస్తున్న జగన్‌తో, చెల్లి షర్మిల ఎలా రాజీపడతారన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.



# రాఖీకి విలువేదీ?

రాఖీ పండగ రోజు దేశంలోని ప్రతి చెల్లి, అక్క కులమతాలకు అతీతంగా తమ సోదరులకు రాఖీ కడతారు. రాఖీకి మరో పేరు రక్షాబంధన్. అంటే తమకు సోదరుల రక్ష ఉంటుందన్నది దాని అసలు భావన. జగన్-షర్మిల చాలాఏళ్లు అన్యోన్యంగానే ఉన్నారు. ప్రతి రాఖీ పండగ రోజు షర్మిల ఎక్కడున్నా వచ్చి జగనన్నకు రక్షాబంధన్ కట్టేది. అన్నయ్యకు స్వీటు తినిపించేది. ఈ దృశ్యాలన్నీ జగన్ సీఎం అయిన మూడేళ్ల వరకూ బాగానే కనిపించేవి.

ఆ తర్వాత ఆస్తిపంచాయితీ ఫలితంగా బందయిపోయాయి. ఇప్పుడేమో చెల్లికి ఇచ్చిన షేర్లు కూడా వెనక్కి తీసుకుని, ఆమెను కోర్టుకు ఈడిస్తే.. ఇక చెల్లి కట్టిన రక్షాబంధన్‌కు అన్న జగన్ ఇచ్చిన విలువేదీ? ఎన్నికల ముందు ఏడాది అయితే.. జగన్ తల్లి విజయమ్మ కొడుకును విడిచి, కూతురు వెంట నడిచింది. ఎన్నికలకు రెండునెలల ముందయితే విజయమ్మ, అసలు ఇండియాలోనే ఉండకుండా, లండన్‌లోని షర్మిల కొడుకు వద్దకు వెళ్లిపోయారు.

కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్ధిగా బరిలోకి దిగిన షర్మిలను గెలిపించమని, లండన్ నుంచే వీడియో ఒకటి విడుదల చేశారు. తాజాగా తన తండ్రి వైఎస్ ప్రవేశపెట్టిన ఫీజు రీఇంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయని జగన్‌కు సిగ్గుందా? అంటూ షర్మిల ఫైరయ్యారు.



# దేశ డ్రోన్ రాజధానిగా ఏపీ

మొదటి పేజీ తరువాయి..

పాటు పర్యటించి అనేక మంది ఐటీ నిపుణులతో సంప్రదించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఇంకా ఏమన్నారంటే..

నాడు నేను ఒకటే చెప్పా... టెక్నాలజీలో ఇండియా బలమైన దేశమని. బ్రిటిష్ వారు మన దేశాన్ని వదిలివెళ్లేటప్పుడు దేశ సంపదతో పాటు కోహినూర్ వజ్రాన్ని తీసుకెళ్లారు. అయితే ఇంగ్లీష్‌ను వదిలివెళ్లారు. నేడు ప్రపంచంలోనే ఇంగ్లీష్ మాట్లాడేవారు ఇండియాలోనే ఎక్కువ మంది ఉన్నారు. గణితంలోనూ ఇండియా వారు బలమైనవారు. సున్నాను కనిపెట్టింది కూడా ఇండియా వారే.

బిల్ గేట్స్ ను కూడా గతంలో హైదరాబాద్ కు ఆహ్వానించి ఇక్కడి పరిస్థితులు వివరించాం. టెలీ కమ్యూనికేషన్‌లో డీ రెగ్యులేషన్ గురించి నాటి ప్రధాని వాజ్‌పేయ్ ని ఒప్పించాం. సెల్ ఫోన్ అన్నం పెడుతుందా అంటూ వెకిలిగా మాట్లాడారు. ఐటీ రంగంలో భారతీయులు బలమైనవారు. బయో టెక్నాలజీ, ఫార్మాలో భారతీయులు సమర్థవంతులు.

టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో తెలుగు ప్రజలు ఎప్పుడూ ముందుంటారు. అడ్వాన్స్ డ్రోన్స్, సీసీటీవీ కెమెరాలు, యాప్‌లు, ఇతర టెక్నాలజీ పరికరాల వినియోగంలో ముందున్నాం. ఐటీ గురించి మాట్లాడిన సందర్భంలో ఉద్యోగాలు చేయడమే కాదు...ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వెళ్లాలని చెప్పాను.

ప్రపంచంలో భారతీయులు ఎక్కువ తలసరి ఆదాయం పొందుతున్నారు. అందులో తెలుగువారు 30 శాతం మంది ఉన్నారు.విమాన సదుపాయం లేని సమయంలో ఢిల్లీ, ముంబైలో దిగి హైదరాబాద్ రావాలని చెప్పాను. వ్యాపారాలు చూసుకుని వెళ్లండని కోరాను...దానికి కారణం హైదరాబాద్‌కు నాడు సరైన విమాన సదుపాయం లేకపోవడమే.

నాటి ప్రధాని వాజ్‌పేయిని ఒప్పించి ఓపెన్ స్కై పాలసీ తెచ్చేలా కృషి చేశాం. అప్పుడు మొదటి సారి ఎమిరేట్స్ నుండి హైదరాబాద్ విమానం నడిచింది. ఆ సమయంలోనే గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు శ్రీకారం చుట్టాం. 32 సార్లు ప్రధానమంత్రి, విమానయాన శాఖ అధికారులతో చర్చించాం.

గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణం తర్వాత హైదరాబాద్ కు ఔటర్ రింగ్ రోడ్, బయోటెక్నాలజీ పార్క్, ఐటీ, ఫార్మా రంగాల్లో పెద్ద సంస్థలను తీసుకొచ్చాం. ఇప్పుడు దేశంలోనే హైదరాబాద్ బెస్ట్ నివాసయోగ్య సిటీ అని గర్వంగా చెప్తుకుంటున్నాం.

మన దేశానికి ఒక డైనమిక్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నారు. ఇండియన్ బ్రాండ్ ను ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్నారు.

వికసిత్ భారత్ 2047 ద్వారా ఇండియాను ప్రపంచంలో నెంబర్ 1 లేదా నెంబర్ 2 స్థానంలో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నారని నేను బలంగా నమ్ముతున్నాను.

నేడు ప్రపంచంలోనే డిజిటల్ కరెన్సీని ఎక్కువగా ఉపయోగించేది ఇండియన్స్. జన్ ధన్, ఆధార్ మొబైల్ (జామ్) అనుసంధానం చేస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టారు.

రాబోయే కాలం అంతా డేటాదే. ఎంత డేటా ఉంటే దేశానికి, పెట్టుబడిదారులకు అంత బాగుంటుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్) ద్వారా నిర్దిష్టమైన సమాచారాన్ని పొందవచ్చు. డ్రోన్స్ ను మనం ఎక్కడికైనా పంపవచ్చు...సరైన సమాచారాన్ని పొందవచ్చు.

ఇటీవల విజయవాడలో పెద్దఎత్తున వరదలు వచ్చాయి. ఆ సమయంలో బాధితులకు ఆహారం కలుషితం కాకుండా, వృధా కాకుండా అందించడానికి దేశంలోనే మొదటిసారిగా డ్రోన్లు వినియోగించి బాధితులకు ఆహారం అందించాం. హెలికాప్టర్ల ద్వారా ఆహారం అందించిన సందర్భంలో పైనుంచి వేయడంతో ఆహార పొట్లాలు పగిలిపోయేవి. కానీ.. డ్రోన్ల ద్వారా సురక్షితంగా 1.50 లక్షల మందికి ఆహారం అందించాం.

అంతేకాదు డ్రోన్లు సిటీలోకి పంపి ఎంత చెత్త ఎక్కడ పేరుకుపోయిందో కూడా సర్వే చేశాం. సరైన సమయంలో అన్నింటిని గుర్తించి 20 మెట్రిక్ టన్నుల చెత్తను నాలుగు రోజుల్లోనే తొలగించాం. రోడ్లు ఎక్కడ సరిగా లేకపోయినా డ్రోన్లు పంపి సమాచారం తెప్పించాం. ఏ రోడ్డు పక్కన చెత్త ఉన్నా పరిశీలించి శుభ్రం చేయించాం. వరద నీరు బయటకు పోవడానికి కారణం డ్రెయిన్లు మూసుకుపోవడమని.. బ్లాక్‌లను గుర్తించి, వాటిని తొలగించి నీటిని బయటకు పంపాం.

భవిష్యత్తులో డ్రోన్లు గేమ్ ఛేంజర్లుగా చెప్పొచ్చు. వ్యవసాయం, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ తదితరాల్లో వాటిని వినియోగించవచ్చు.

విజిబుల్ పోలీసింగ్...ఇన్ విజిబిల్ పోలీస్ కు ప్రాధాన్యమిస్తున్నాం. టెక్నాలజీ సహాయంతో నేరగాళ్ల ఆటకట్టిస్తాం. ప్రతి అంశంలోనూ ఖచ్చితత్వాన్ని సాధించడంతో పాటు చివరి మైలు వరకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడంలో టెక్నాలజీని వినియోగించుకుంటాం. భూసార పరీక్షలు, పురుగుమందుల పిచికారీ, భూ సర్వే, భూసార పరీక్షలు తదితరాలను డ్రోన్ల ద్వారా నిర్వహించవచ్చు. కనీసం 100 నుండి 150 వరకు డ్రోన్ అప్లికేషన్స్ (డ్రోన్ యూజ్ కేస్‌లు) వినియోగం లక్ష్యంగా పనిచేస్తున్నాం. అప్లికేషన్స్‌ను క్షేత్రస్థాయిలో పరీక్షించి ఆయా కంపెనీలకు సరైన విధంగా ఫీడ్‌బ్యాక్ ఇచ్చేలా పైలట్ ప్రాజెక్టులకు వీలుకల్పిస్తాం.

నాకు కావాల్సింది డ్రోన్ల ద్వారా అభివృద్ధి. ఇండియా కు రెండంకెల వృద్ధిరేటు సాధించే సత్తా ఉంది. నాలెడ్జ్ ఎకానమీలో గ్లోబల్ సర్వీస్‌లు అందించగల సత్తా కూడా మన దేశానికి ఉంది.

పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, విద్యావేత్తల నుండి సలహాలు, సూచలను తీసుకుని డ్రోన్ పాలసీని ప్రవేశపెడతాం. 15 రోజుల్లోనే డ్రోన్ పాలసీని ఆవిష్కరిస్తాం. కనీసం 35 వేలకు పైగా డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. డ్రోన్ సిటీ ఆఫ్ ఇండియాగా అమరావతిని తీర్చిదిద్దుతాం.

ఏఐ, ఎమ్ఎల్.. ప్రతి ఒక్కరి జీవితాలను ప్రభావితం చేస్తాయి. మీ అందరికీ ఒక సూచన ఇస్తున్నా...థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ విధానాన్ని అనుసరించాలి.

ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో డ్రోన్ హబ్ కోసం 300 ఎకరాలు కేటాయిస్తాం. అక్కడ డ్రోన్ హబ్ ఏర్పాటు చేస్తే పెద్ద నగరాలైన హైదరబాద్, చెన్నై, బెంగళూరు, అమరావతికి దగ్గరగా ఉంటుంది. అక్కడ డ్రోన్ మ్యానుఫ్యాక్చరింగ్ కు సహకారం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

నేను డ్రోన్లు తయారీదారులకు కూడా చెప్తున్నా....మీకు నేను అంబాసిడర్ గా ఉంటాను....మీ మార్కెట్ ను ప్రమోట్ చేస్తా. నేను చాలా మంది ప్రధానులను చూశాను కానీ టెక్నాలజీని ఇంతగా అర్థం చేసుకునే వ్యక్తి ప్రధాని మోదీ. స్నేహపూర్వక వాతావరణంలో విధానాల రూపకల్పనకు సిద్ధంగా ఉన్నాం.

స్టూడెంట్స్, టీచర్స్, ప్రొఫెసర్స్ కు కూడా చెప్తున్నా నాలెడ్జ్ ఎకానమీకి ఇది మంచి సమయం. ప్రతిదీ అదుబాటులో ఉంది. ప్రతి దాన్ని ఎలా వినియోగించుకోవాలో ఆలోచిస్తే ఇండియన్స్ ను ఎవరూ ఎదుర్కోలేరు. నేడు మన దేశం యువ జనాభా తద్వారా యంగ్ టాలెంట్‌తో తొణికిసలాడుతోంది.

కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా టెక్నాలజీ, ఇన్నోవేషన్ లో భాగస్వాములవుతున్నారు. సమష్టి భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని డ్రోన్ హబ్‌గా మారుస్తాం.

రాష్ట్రంలోని యూనివర్సిటీలు కూడా థియరిటికల్ విద్యకే కాకుండా అప్లికేషన్స్‌కు ప్రాధాన్యమివ్వాలి. నవ టెక్ ఆవిష్కరణలు దిశగా యువతను ప్రోత్సహించాలి. రాష్ట్రంలో 5 రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం.అమరావతిలో హెడ్ క్వార్టర్ ఉంటుంది.. మిగతావి విశాఖ, రాజమండ్రి, తిరుపతి, అనంతపురంలో ఏర్పాటు చేస్తున్నాం. 2047 నాటికి ఒక కుటుంబం...ఒక వ్యాపారవేత్త ఉండాలన్నది నా అభిమతం.

25 ఏళ్ల క్రితం ప్రతి కుటుంబంలో ఒక ఐటీ వ్యక్తి ఉండాలని ఆకాంక్షించాని.. అదే విధంగా ఇప్పుడు చెప్తున్నా ఒక కుటుంబంలో ఒక వ్యాపారవేత్త, ఒక స్టార్టప్ కంపెనీ ఉండాలని చెప్తున్నా. ఇది సక్సెస్ అయితే భారత్.. టెక్నాలజీ, గ్లోబల్ సర్వీసెస్‌లో ముందుంటుంది.

## తెలంగాణలో
# స్లీపర్ సెల్స్

మొదటి పేజీ తరువాయి..

1978లో రమీజా హత్య కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో హైదరాబాద్ నగరంలో మత కలహాలు చెలరేగాయి. హైదరాబాద్‌లో మంటలు రేగి, అల్లర్లు జరిగాయి. వందల మంది ప్రాణాలు పోయాయి. 1982-83 సంవత్సర కాలంలోనూ కాంగ్రెస్ పార్టీ మత కలహాలు సృష్టించి వందల మందిని బలిపెట్టింది. వారి శవాలమీద రాజకీయం చేసింది. 2014కు ముందు ప్రపంచ వ్యాప్తంగా సిరియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్, భారత్.. ఇలా అనేక చోట్ల టెర్రరిస్టులు జిహాదీల పేరిట రక్తాన్ని ఏరులుగా పారించారు.

జమ్ము కాశ్మీర్‌లో భారత సైనికుల మీద రాళ్ల వర్షం కురిసినప్పుడు, సైన్యం ట్రక్కుల మీద బాంబులు పేలినప్పుడు ఆ మారణహోమాన్ని చూసి ప్రజలు ఏడ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చాలాచోట్ల ఉన్మాదంతో జిహాదీ పేరుతో బాంబు దాడులకు పాల్పడిన ఘటనలు చాలా ఉన్నాయి. 2004 నవంబర్ 1న సరూర్ నగర్ దగ్గర కాలేజీ బస్సు కింద బాంబు పేలి, ప్రజలు గాయపడ్డారు.

2004 నవంబర్ 12న జామే ఉస్మానియా సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కన బాంబు పేలుడు సంఘటన చోటు చేసుకుంది. 2007 మే 18న పాతబస్తీ మక్కా మసీదులో బాంబులు పేలి 14 మంది చనిపోయిన్రు. చాలామంది గాయపడ్డారు.

2007 ఆగస్టు 25వ తేదీన లుంబినీ పార్కు, కోఠీలోని గోకుల్ చాట్‌ల్లో సంభవించిన పేలుళ్లలో 42 మంది మరణించారు. వందల మంది గాయాలపాలయ్యిన్రు.


తెలంగాణలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ హయాంలో మత కలహాలతో జరిగిన దాడుల్లో వందల మంది చనిపోయారు. అలాంటి భయానక పరిస్థితుల తర్వాత ఏ షాపుకెల్లినా, జనసమర్థంగా ఉన్న ప్రాంతాలకు మెటల్ డిటెక్టర్లు లేకుంటే అక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.

నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమాయక ప్రజల జీవితాలతో చెలగాట మాడుతూ, సమాజాన్ని అస్థిరపర్చే టెర్రరిస్టులమీద ఉక్కుపాదం మోపిన్రు. జమ్మూ కశ్మీర్ వైపు పరాయి దేశం కన్నెత్తి చూడకుండా, ప్రశాంతత నెలకొల్పిన ప్రభుత్వం బిజెపి, టెర్రరిస్టులపై ఉక్కు సంకల్పంతో ఉక్కుపాదం మోపిన నాయకుడు నరేంద్ర మోదీ. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓట్ల రాజకీయం కోసం.. మత కలహాలు సృష్టించే వారిని పట్టుకోలేక, నియంత్రించే దమ్ములేక, దాడులకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపిన వారిపై హత్యా కేసులు పెట్టించి, బిజెపి నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గం. ఇటువంటి వైఖరి తగదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలి.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 23, అక్టోబర్ 2024 ||

## డిజిటల్ క్రాప్ సర్వే పేరుతో ఏఈఓలపై వేధింపులు తగవు

- డిజిటల్ సర్వేకు ఒప్పుకోలేదని 150 మంది ఏఈఓలను వివిధ కారణాలతో సస్పెండ్ చేయడాన్ని ఖండించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:

డిజిటల్ క్రాప్ సర్వేకు ఒప్పుకోలేదని 150 మంది ఏఈఓలను సస్పెండ్ చేయడం దారుణం.కేంద్ర ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో పక్క రాష్ట్రాల్లో ఏజెన్సీలు, ఇతర శాఖల సహాయంతో కేంద్ర ఇచ్చే నిధుల ద్వారా జరుగుతుంటే ఇక్కడ ఎందుకు ఏఈఓల నెత్తిన రుద్దుతున్నారు.

తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు మేలు చేసేందుకు ఐదు వేల ఎకరాలకు ఒక ఏఈఓను నియమించాలని .. 1500 కొత్త ఏఈఓల పోస్టులను సృష్టించి 2601 రైతు వేదికలను ఏర్పాటు చేయడం జరిగింది.తెలంగాణలో వ్యవసాయ విస్తరణ, సాగు పెంపు, అధిక దిగుబడి సాధించి దేశానికి అన్నపూర్ణగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర ఎనలేనిది.

అప్పటికీ వారికి పనిభారం పెరుగుతుందని మళ్లీ సర్వే చేయించి సుమారు 350 కొత్త క్లస్టర్ల ఏర్పాటుకు నిర్ణయించడం జరిగింది .. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వాటిని మంజూరు చేసి కొత్త వారిని నియమించాలి. ఏఈఓల విజ్ఞప్తి మేరకు డిజిటల్ క్రాప్ సర్వేకు అవసరమైన సహాయకులను నియమించడం, ఏజెన్సీలకు పనిని అప్పగించడం చేయాలి.

# గుర్లలో డయేరియా వ్యాప్తిపై సమగ్రంగా విచారణ

- వైద్య, నీటిసరఫరా, పంచాయతీరాజ్ అధికారుల నుంచి వివరాల సేకరణ
- గుర్లలో క్షేత్రస్థాయి పరిస్థితులపై అధ్యయనం
- జిల్లాలో పర్యటించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

విజయనగరం,మహానాడు:

గుర్ల మండల కేంద్రంలో డయేరియా ప్రబలి పలువురి మృతికి దారితీసిన ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విచారణ అధికారి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళ వారం జిల్లాలో పర్యటించారు.

కలెక్టర్ కార్యాలయంలో ముందుగా జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, ఇతర జిల్లా అధికారు లతో మాట్లాడి తాగునీరు కలుషితం కావడానికి గల కారణాలు, ఆ గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు, డయేరియా బాధితులకు అందించిన వైద్య సహాయం తదితర అంశాలపై సమగ్రంగా సమాచారం సేకరించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, వైద్య ఆరోగ్యశాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో యీ ఘటన జరిగిన వెంటనే చేపట్టిన చర్యలపై ఆరా తీశారు.

వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వివిధ స్థాయిల్లో గుర్ల మండలంలో అందుబాటులో వున్న వైద్యాధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకొని వారు ఏ విధులు నిర్వహిస్తున్నారనే సమాచారం జిల్లా వైద్య అధికారి డా.ఎస్.భాస్కరరావు ద్వారా తెలుసుకున్నారు. గుర్లలో డయేరియా ప్రబలడానికి ముందే ఆ మండలంలోని పరిసర గ్రామాల్లో నమోదైన డయేరియా కేసుల సమాచారం కూడా తెలుసుకున్నారు.



గుర్లలో డయేరియా కేసులు బయటపడిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ స్పందించిన తీరు, ఆ శాఖ ద్వారా అందించిన వైద్యసహాయం తదితర అంశాలపై ఆరా తీశారు. గుర్లలో మొదట కేసు ఎప్పుడు బయటపడిందీ ఆ తదనంతరం ఎంత వ్యవధిలో వైద్యసహాయం అందించిందీ తదితర వివరాలు తెలుసుకున్నారు. తాగునీటి నాణ్యతపై జరిపిన ల్యాబ్ పరీక్షల్లో డయేరియా వ్యాప్తికి కారణమైన బాక్టీరియా వున్నట్టు తేలిందని డి.ఎం.హెచ్.ఓ. తెలిపారు.

గ్రామంలో తాగునీరు కలుషితం కావడానికి గల కారణాలపై కూడా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆరా తీశారు. తాగునీరు పరీక్షల అనంతరం వచ్చిన ల్యాబ్ రిపోర్టుల ఫలితాలపై ఆరా తీశారు. ఓవర్ హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేస్తున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. గ్రామంలో అక్టోబరు నెల వర్షపాతం వివరాలపై తహశీల్దార్ ఆదిలక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో పెద్దగా వర్షాలు కురవలేదని ఆమె వివరించారు.

ఎస్.ఎస్.ఆర్.పేట తాగునీటి పథకం నుంచి సరఫరా అయిన నీరు ఏమైనా కలుషితం అయ్యే అవకాశం వుందా అనే అంశంపై గ్రామీణ నీటి సరఫరా ఎస్.ఇ. ఉమాశంకర్ ను ఆరా తీశారు. తాగునీటి పైపులైన్ల లీక్ వల్ల కూడా నీరు కలుషితం అయ్యే అవకాశం వుందని, డ్రెయిన్లలో వున్న పైపులైన్లను వెంటనే తొలగించి వాటిని మార్చాల్సి వుందన్నారు. ఓవర్‌హెడ్ ట్యాంకులను ఎన్ని రోజుల కోసారి శుభ్రపరుస్తున్నారనే అంశంపై ప్రశ్నించారు.

ఏ దశలో తాగునీరు కలుషితం అయ్యిందనే విషయంపై గ్రామీణ నీటిసరఫరా అధికారులను ప్రశ్నించారు. గ్రామంలో బహిరంగ మలవిసర్జన జరుగుతున్నట్టు తెలిసిందని, గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని కుటుంబాలు ఎన్ని ఉన్నాయనే అంశంపై ఆరా తీశారు. గ్రామంలోని 918 కుటుంబాల్లో 180 మందికి మరుగుదొడ్లు లేవని, మరికొన్ని కుటుంబాలకు మరుగుదొడ్లు వున్నా వాటిని ఇతర అవసరాలకు వినియోగిస్తున్నట్టు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు వివరించారు. గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లను సరైన డిజైన్‌తోనే నిర్మించారా లేదా అనే అంశంపై ఆరా తీశారు.

గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై డివిజనల్ పంచాయతీ అధికారి మోహనరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులను ప్రశ్నించారు.

భవిష్యత్తులో గుర్ల వంటి డయేరియా ఘటనలు జరగకుండా చేపట్టాల్సిన చర్యలను సూచించాలని డి.ఎం.హెచ్.ఓ.ను ఒక నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల్లో తగిన అవగాహన కలిగించడం, తాగునీటి వనరులను క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయడం, ప్రజల అలవాట్లలో మార్పు తీసుకు రావడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ప్రోత్సహించడం వంటి చర్యల ద్వారా డయేరియా వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చని పేర్కొన్నారు.

చీపురుపల్లి ఆర్.డి.ఓ. సత్యవాణితో మాట్లాడి డయేరియా ప్రబలిన అంశంపై ఆమె నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, గ్రామీణ నీటిసరఫరా చీఫ్ ఇంజనీర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జగన్.. అసెంబ్లీకి రామ్మా!

- స్పీకర్ పాత్రుడు ఆహ్వానం

అనకాపల్లి,మహానాడు:

అసెంబ్లీ సమావేశాలకు రావాలని జగన్ ను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆహ్వానించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఇద్దరం ముచ్చటించుకుందాం అన్నారు. నర్సీపట్నంకు 100 రోజుల్లో రూ.40 కోట్లు తీసుకువచ్చానని, నాతవరం మండలానికి భారీగా నిధులు కేటాయించామని, తాండవ గేటు మరమ్మతు పనులు పూర్తి చేయించామని వివరించారు. పంట సీజన్ ప్రారంభమైన వెంటనే కొత్త గేటు ఏర్పాటు చేయిస్తామని చెప్పారు.

పోలవరంపై తాండవ ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వెల్లడించారు. తాండవ ఎత్తిపోతల పథకం అంచనా వ్యయం రూ.2,900 కోట్లు అని అయ్యన్న పేర్కొన్నారు. తాండవ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు.

## ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం

- బీసీ సంక్షేమ మంత్రి సవిత

అమరావతి,మహానాడు:

కడప జిల్లాలో పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో బలైన ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి, కడప జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత



వెల్లడించారు.

తక్షణమే ఆర్థిక సాయం అందించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్ ను ఆదేశించామని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 19న కడప జిల్లా గోపవరం మండలంలోని సెంచురీ ప్యానెల్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న అటవీప్రాంతంలో ఇంటర్ విద్యార్థినిపై విఘ్నేశ్ అనే యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో విద్యార్థిని మృతి చెందిన విషయం తెలిసిందే.

ఘటన జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే నిందితుడిని అరెస్టు చేశామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడిపై విచారణ కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా... మృగాళ్లు భయపడేలా కఠిన శిక్ష విధిస్తామని స్పష్టంచేశారు. ఈ నేపథ్యంలో బాధిత విద్యార్థిని కుటుంబానికి చంద్రబాబు నేతృత్వం లోని ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలవాలని నిర్ణయించిందన్నారు.

రూ.5 లక్షల మేర ఎక్స్ గ్రేషియా ప్రకటించిందన్నారు. తక్షణమే బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జేసీ అదితి సింగ్ ను ఆదేశించామని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.



## మరో సియోల్ నగరం కానున్న హైదరాబాద్

- మూసీ ప్రక్షాళనతో కలలకు సాకారం
- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

సియోల్,మహానాడు:

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ఎంపీ చామల తో పాటు తెలంగాణా మంత్రులు,ఎమ్మెల్యేలు అధికారుల బృందం నాలుగు రోజుల పర్యటన నేపథ్యంలో రెండో రోజుకు చేరుకుంది. సియోల్ లో చెంగిచియాన్ నది,హన్ నదులను పరిశీలించి వాస్తవ పరిస్థితులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్ తెలంగాణ అధికారుల బృందం పరిశీలించారు. అక్కడ ఉన్న నదులు వాటి ప్రక్షాళన, అనంతరం చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే వనరుల పునర్వినియోగంపై రివర్స్ ఫ్రంట్ అధికారులతో చర్చించారు.





ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా వ్యర్థాలను పునర్వినియోగం లోకి తెచ్చే అద్భుత సాంకేతిక పరిజ్ఞానం సియోల్‌లో వినియోగంలో ఉందన్నారు. సియోల్ నగరం నడిబొడ్డు నుండి ప్రవహించే చెంగిచియాన్ నది హైదరాబాద్ మధ్యలో ప్రవహించే మూసిలాగా మురికిమయంగా ఉండేదన్నారు. నదిని సియోల్ నగర పాలక సంస్థ ప్రక్షాళనతో అత్యంత సుందర నగరంగా సియోల్ మారిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన మూసినది ప్రక్షాళనతో హైదరాబాదు నగరం మరో సియోల్ గా మారనుందని అన్నారు. చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే పునర్వినియోగం ప్లాంట్లను తెలంగాణ ప్రభుఉత్వం నెలకొల్పుతుందని వివరించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుకి మూసి నది ప్రక్షాళన ప్రతిష్టాత్మకంగా మార్చుకొని సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారని మూసి నదికి పునర్జీవం పోస్తే హైదరాబాద్ మహానగరం కూడా సియోల్ నగరంగా మారనుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మూడు నెలల్లో అందుబాటులోకి కౌన్సిల్ భవనం

- మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు

హైదరాబాద్, మహానాడు:



అసఫ్ జాహీల నిర్మాణశైలితో ఉన్న అసెంబ్లీ పాతభవనాన్ని..అదే నిర్మాణ కౌశలంతో అద్భుతంగా పునరుద్ధరిస్తున్న మని రోడ్లు భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు.

అసెంబ్లీ ప్రాంగణంలోని హెరిటేజ్ భవనమైన పాత అసెంబ్లీ భవన పునర్నిర్మాణంపై స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్‌తో కలిసి భవన నిర్మాణ పురోగతిపై సమీక్షించారు.



భవనాన్ని పునర్నిర్మిస్తున్న ఆగాఖాన్ ప్రతినిధులు, ఆర్ అండ్ బీ అధికారులు మరియు అసెంబ్లీ సెక్రెటరీ నర్సింహాచార్యులుతో సమావేశం నిర్వహించిన ఇరువురు మంత్రులు రాబోయే రెండు నుంచి మూడు నెలల్లో భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని.. ఎక్కడా చారిత్రక వైభవానికి ఇబ్బందులు లేకుండా భవనాన్ని సర్వాంగ సుందరంగా తిర్చిదిద్దాలని ఆగాఖాన్ ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు.

భవనానికి కావల్సిన ఎలక్ట్రిఫికేషన్ వ్యవస్థ మరియు ప్లంబింగ్ పనులపై టెండర్లు పిలవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశంలో పాల్గొన్న ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందనకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు, ఆగాఖాన్ ట్రస్ట్‌కు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న రూ.2 కోట్ల రూపాయల నిధులను సమావేశం నుంచే ఉపముఖ్యమంత్రితో మాట్లాడి.. అప్పటికప్పుడే విడుదల చేయించారు.

బిల్లుల కోసం ప్రజోపయోగమైన పనులు ఆపొద్దని అధికారులకు సూచించిన మంత్రి.. ఏదైనా బిల్లులు పెండింగ్ లో ఉంటే తనకు గానీ.. సహచర మంత్రి శ్రీధర్ బాబుకు చెప్పినా వెంటనే నిధులు విడుదల అయ్యేలా చూస్తామని చెప్పారు.

ఈ హెరిటేజ్ భవనం అందుబాటులోకి వస్తే.. కౌన్సిల్ హాల్‌ను అసెంబ్లీ భవనంలోకి మార్చవచ్చని.. పార్లమెంట్ తరహాలో వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటే ప్రజలకు అసెంబ్లీ మరింత చెరువ అవుతుందని ఆయన తెలిపారు. పార్కింగ్, సెక్యూరిటీ సిబ్బందికి ప్రత్యేక గదులను నిర్మించాల్సిన అవసరం ఉందని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు.. పనులు వేగంగా సాగేందుకు ప్రత్యేకంగా ఒక ఎస్.ఈ స్థాయి అధికారిని నియమించి పనులను పర్యవేక్షించాలని ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందనకు ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో అలసత్వానికి తావులేకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు.

లోక్ సభ, రాజ్యసభలో ఉన్నట్టుగానే అసెంబ్లీ భవన ప్రాంగణంలోనే సెంట్రల్ హాల్‌ను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. అంతేకాదు, తన ఐటీ శాఖ ద్వారా అసెంబ్లీకీ అవసరమైన నెట్ వర్కింగ్ సేవలను అందించేందుకు కావాల్సిన ప్రతిపాదనలు పంపిస్తే వెంటనే ఆమోదం తెలుపుతానని ఆయన తెలిపారు.







## ముత్యాలమ్మ ఆలయంలో త్వరలో నూతన విగ్రహా ప్రతిష్ట

- మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్,మహానాడు:

ముత్యాలమ్మ దేవాలయంలోఅమ్మవారి నూతన విగ్రహాన్ని త్వరలోనే ప్రతిష్టించనున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన కార్యాలయంలో ప్రముఖ దేవాలయాలకు చెందిన పలువురు పండితులు, పలువురు కుమ్మరి బస్తీ వాసులతో సమావేశం నిర్వహించారు.

అనంతరం కుమ్మరిగూడకు పండితులతో కలిసివెళ్ళి బస్తీ వాసులతో మాట్లాడారు. అనంతరం అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ముందుగా ఆయన బస్తీ వాసులు, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమ్మవారి విగ్రహం ధ్వంసం చేయడం చాలా బాధాకరమని, దుర్మార్గపు చర్య అని పేర్కొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రశాంతంగా ఉన్న సికింద్రాబాద్ ప్రాంతంలో సంఘటన జరిగిన నాటి నుండి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని విచారం వ్యక్తం చేశారు. తనాకు ఊహ తెలిసిన తర్వాత ఇలాంటి పరిస్థితులను ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు ముగింపు చెప్పాలని, ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవినం సాగించాలనేది తమ ఉద్దేశం అని శ్రీనివాస్ యాదవ్ వివరించారు.

బస్తీవాసుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని పండితుల సూచనలు, సలహాల మేరకు నూతన అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేకం, మూడు రోజుల పాటు శాంతి పూజలు, హెూమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. బస్తీ వాసులు ప్రతి ఇంటి నుండి అమ్మవారికి బోనాలు సమర్పిస్తామని తెలిపారు. ఎలాంటి రాజకీయ ప్రమేయాలకు అవకాశం లేకుండా పూర్తిస్థాయిలో బస్తీవాసుల సమక్షంలోనే పూజా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అమ్మవారి విగ్రహం ప్రతిష్ట, పూజల తేదీలను త్వరలోనే నిర్ణయించి ప్రకటించడం జరుగుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో మోండా మార్కెట్ మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, ఆలయ ట్రస్టీ సభ్యులు కిరణ్, కిషోర్, మహేష్, ఎల్లేష్, సాయి, బస్తీ వాసులు మురళి, రవి, సునీత, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అద్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కై లాబ్ యాదవ్, నాగులు, రాములు, మహేష్ యాదవ్, సత్యనారాయణ, జయరాజ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీపతి, ప్రేమ్, శ్రీహరి తదితరులు ఉన్నారు.

## అస్తిత్వ ఉద్యమాలకు కొమురం భీమ్ గొప్ప స్ఫూర్తి

- దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,మహానాడు:

అంధకారపు అణచివేత పొరలను చీలుస్తూ ఉదయించిన ఆదివాసీ వీరుడు కొమురం భీమ్ అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. నేడు కొమురం భీమ్ జయంతి సందర్భంగా సెక్రటేరియట్ లోని తన ఛాంబర్‌లో మంత్రి సురేఖ కొమురం భీమ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు.






ఆత్మగౌరవ పోరాటాలకు, అస్తిత్వ ఉద్యమాలకు కొమురం భీమ్ గొప్ప స్ఫూర్తినిచ్చాడని మంత్రి సురేఖ తెలిపారు. కొమురం భీం ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే తెలంగాణలోని సబ్బండ వర్గాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమించేలా ప్రేరణనిచ్చాయని మంత్రి అన్నారు.


కొమురం భీమ్ త్యాగాలకు గుర్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటుకు పూర్వమే పెదవాగు నది పై కొమురం భీమ్ పేరుతో ప్రాజెక్టును చేపట్టి, ఆయన త్యాగాలను గుర్తించిందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. కొమురం భీమ్ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ గొప్ప పోరాటం చేసి, నియంతృత్వాన్ని తుదముట్టించి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. కొమురం భీమ్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 23, అక్టోబర్ 2024


# 5,500 డ్రోన్లతో వినీలాకాశంలో
# కృష్ణమ్మ నడిబొడ్డున డ్రోన్ షో అద్భుత ప్రదర్శన






జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 23, అక్టోబర్ 2024




# ఆమె ఇకలేరు!



**గుంటూరు, మహానాడు:**
ప్రియుడు నవీన్ దాడి చేయడంతో బ్రెయిన్ డెడ్ కు గురైన సుహానా ఇక లేరు. జిజిహెచ్ లో చికిత్స పొందుతూ ఆమె ఈలోకాన్ని వీడింది. మూడు రోజుల క్రితం జిజిహెచ్ లో సుహానాను చికిత్స నిమిత్తం చేర్పించారు. ఆమె చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. ఇదిలావుండగా, నేడు జిజిహెచ్ లో సుహానా కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించడానికి ఏర్పాట్లు చేసినట్టు సమాచారం.

కాగా, నిందితుడు నవీన్‌ను తెనాలి పోలీసులు అరెస్టు చేశారు.



అర్బన్ ల్యాండ్ రికార్డ్ కోసం సర్వే- రీ సర్వేలో ఆధునిక సాంకేతిక విధానాల అమలుపై న్యూఢిల్లీలోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ జరుగుతున్న అంతర్జాతీయ వర్క్ షాప్ ముగింపు సభకు మంగళవారం ముఖ్య అతిథిగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. వీరిని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సర్వే-రీ సర్వేపై వర్క్ షాప్‌లో చర్చించిన అంశాలు, నూతన విధానాలను అడిగి తెలుసుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయాల్సిన విధానంపై చర్చించారు.



# మాజీ ఎమ్మెల్యే బొల్లాపై కేసు!

**వినుకొండ, మహానాడు:**
స్థానిక మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై కేసు నమోదు అయింది. అంగన్వాడీలను దూషించి, బెదిరించారని పోలీసులు కేసు నమోదు చేశారు. 2023 డిసెంబర్ 27న అంగన్వాడీల ఆందోళన సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుందని సిఐటియు నేత హనుమంతరెడ్డి అదే రోజు ఫిర్యాదు చేశారు. అయితే, పోలీసులు పట్టించుకోవడం లేదని కోర్టును ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేయాలని జులై 31న వినుకొండ కోర్టు ఆదేశించింది. వినుకొండ పోలీసులు సెప్టెంబర్ 23న కేసు నమోదు చేశారు.



తెనాలి నియోజకవర్గం నందు ఐతానగర్‌కు చెందిన సహానా మీద జరిగిన దాడిలో వల్లభాపురంకు చెందిన నిందితుడు అయిన రాగి నవీన్ తల్లి రాగి కుమారి స్వయంగా తానే తన కొడుకు వైసీపీకి చెందిన మనిషి అని.. వారి వలనే రౌడీషీటర్ అయ్యాడని, రాజకీయంగా వైసీపీ నేతలు ఈ ఘటననీ వాడుకుంటున్నారు అని వేధింపులకి గురిచేస్తున్నారని ఆమె వెల్లడించారు. తన కుటుంబాన్ని రాజకీయ స్వలాభం కోసం వేదించవద్దని సరైన రీతిలో విచారణ చేయాలనీ కూటమి ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# గ్లోబల్ డ్రోన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్



- వరదల సమయంలో డ్రోన్ల వినియోగం సరికొత్త విప్లవం..
- 1996లోనే విజన్-2020 దిశగా ఆలోచించిన దార్శనికుడు చంద్రబాబు..
- సమైక్యాంధ్రలో చంద్రబాబు చర్యల వల్లే వరల్డ్ క్లాస్ సిటీగా హైదరాబాద్..
- సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీ..
- రాబోయే 20 ఏళ్లలో 200కు పైగా విమానాశ్రయాలు..
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

**మంగళగిరి,మహానాడు:**
సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీతో కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి.. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఉపయోగపడుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

మంగళగిరి సి.కె. కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్-2024లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విజనరీ డైనమిక్ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని.. ప్రపంచ డ్రోన్ హబ గా ఏపీ ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

విజయవాడ వరదల సమయంలో డ్రోన్ల విని



యోగంతో అత్యవసర సేవలు అందించడం సరికొత్త విప్లవమని తెలిపారు. రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని.. దేశవ్యాప్తంగా అందరూ నేడు అమరావతి వైపే చూస్తున్నారన్నారు.

## ఏపీలో తొలిసారిగా డ్రోన్ సమ్మిట్-2024

ఢిల్లీ తర్వాత అమరావతిలోనే డ్రోన్ సమ్మిట్-2024 నిర్వహించడం జరుగుతోంది. రెండ్రోజుల పాటు నిర్వహించే డ్రోన్ సమ్మిట్‌ను గ్రాండ్ ప్రారంభించడమే గాక దేశానికే అమరావతిని డ్రోన్ కేపిటల్ గా చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్న ఏపీకి ధన్యవాదాలు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1996 లోనే సీఎం చంద్రబాబు విజన్-2020 తీసుకొచ్చారు. ఇప్పుడు డ్రోన్ల సద్వినియోగంలోనూ అదే దూరదృష్టితో ముందుకెళ్తున్నారు. చంద్రబాబు ఎప్పుడూ భావితరాల భవిష్యత్ గురించే



ఆలోచిస్తారు.

## చంద్రబాబు నిర్ణయాల వల్లే వరల్డ్ క్లాస్ సిటీగా హైదరాబాద్

సమైక్యాంధ్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాల వల్లే హైదరాబాద్ వరల్డ్ క్లాస్ సిటీగా ఆవిర్భవించింది. చంద్రబాబు యువతరానికి ఒక మార్గదర్శి అయితే నాకు ఒక మెంటర్‌గా ఉన్నారు. 36 ఏళ్లకే నన్ను కేంద్ర కేబినెట్‌కి పంపించారు. యువతని ప్రోత్సహించడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారనేందుకు ఇదే ఒక మంచి ఉదాహరణ. 1996లో చంద్రబాబు హైదరాబాద్ గురించి ఎలా మాట్లాడారో ఇప్పుడు అదే జీల్‌తో డ్రోన్ గురించి మాట్లాడుతున్నారు.

## 20 ఏళ్లలో 200కు పైగా విమాశ్రయాలు

అదేవిధంగా దేశాభివృద్ధికోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి ప్రధాని మోదీ. ఏ దేశం వెళ్లినా భారత్ గురించి, మోదీ పాలనలో సాధించిన డెవలప్ గురించి మాట్లాడుతున్నారు. పదేళ్ల క్రితం 74గా ఉన్న ఎయిర్ పోర్టుల సంఖ్యను 150కి పైగా పెంచారు. రాబోయే 20 ఏళ్లలో 200కు పైగా విమాశ్రయాలు వస్తాయి. ప్రయాణికుల సంఖ్యను బట్టి ఎయిర్‌పోర్టులు, విమానాలు పెంచుతాం. డ్రోన్ నిబంధనలను కేంద్రం సులభతరం చేసింది. డ్రోన్ స్టార్టప్‌లను, యువత పాత్రను కేంద్రం ప్రోత్సహిస్తోంది.

## చంద్రబాబు చొరవ వల్లే డ్రోన్ సమ్మిట్

ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో డ్రోన్ల టెక్నాలజీ పెరిగింది. నేడు ఎకనమిక్, ఫిజికల్ స్థితిగతులను డ్రోన్స్ మారుస్తున్నాయి, మ్యానుఫ్యాక్చరింగ్ తదితర కీలక రంగాల్లో ఇప్పటికే మార్పులు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో చంద్రబాబు చొరవతోనే అమరావతిలో డ్రోన్ సమ్మిట్ నిర్వహిస్తున్నారు. సరికొత్త సాంకేతికతను వాడుకోవడం గురించి సీఎం నిత్యం చర్చలు జరుపుతుంటారు. తాను కేంద్రమంత్రి అయ్యాక చాలా మంది ముఖ్యమంత్రులు ఎయిర్‌పోర్టులు, హెలిపోర్టుల గురించి అడిగారు. కానీ ఎయిర్‌పోర్టులతో పాటు కనెక్టివిటీ, డ్రోన్‌ల ప్రాధాన్యం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు.

## ఏపీలో బెస్ట్ పాలసీ

డ్రోన్‌లో వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానం వచ్చింది. ఇలాంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీకి తేవాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారు. అందుకే.. డ్రోన్ టెక్నాలజీ నిపుణులు ముందుకు రావాలని.. ఇక్కడ నిర్మాణాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. డ్రోన్ దీదీ ప్రోగ్రాం ద్వారా దేశంలో మహిళలకు ఉపాధి కూడా కలుగుతోంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు అందరితో మాట్లాడి పాలసీ రూపొందిస్తోందని.. కాబట్టి బెస్ట్ పాలసీ అవుతుంది కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో రైతు గోస

- కాంగ్రెస్ పాలనలో రైతాంగం అన్ని రకాలుగా మోసపోతున్నారు
- రైతు బంధు ఇయ్యక, రుణమాఫీ చెయ్యక, బోనస్ ఇవ్వక చివరకు పంట కొనుగోలు కూడా చేయక పోవడం అన్నదాతకు శాపంగా పరిణమించింది.
- ప్రభుత్వ తీరు పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం

**హైదరాబాద్,మహానాడు:**
తెలంగాణ రాష్ట్రంలో 44.5 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పత్తిసాగు జరిగిందని అధికారిక అంచనాలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 322 సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభించినట్లు ఆర్భాటంగా ప్రకటించారు. ఆచరణలో ఇప్పటి వరకు ఒక్క రైతు దగ్గర కూడా పత్తి కొనుగోలు చేసిన పాపాన పోలేదు.

కాంగ్రెస్ ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకారం, పత్తి మద్దతు ధర క్వింటాల్ కు రూ. 7521తో పాటు, రూ. 500 బోనస్ కలిపి రూ. 8021 కొనుగోలు చేయాల్సింది. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు ప్రైవేటు వ్యాపారస్తులకు 5వేలకే అమ్ముకునే దుస్థితి వచ్చింది.

అకాల వర్షాల వల్ల దిగుబడి తగ్గిపోయి ఎకరానికి నాలుగు క్వింటాళ్ల పత్తి కూడా పండలేదు. గోరు చుట్టు మీద రోకటి పోటులా దిగుబడి తగ్గడంతో పాటు తక్కువ ధరకు అమ్ముకొని పత్తి రైతులు దారుణంగా నష్టపోతున్నారంటే ఇది పూర్తిగా రేవంత్ సర్కారు వైఫల్యం.

మక్కల పరిస్థితి మరీ దారుణం. మక్కల కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు ఉత్తర్వులు కూడా జారీ చేయలేదు. మక్కల మద్దతు ధర రూ. 2,225. కాంగ్రెస్ ఇస్తానన్న బోనస్ కలిపితే రైతుకు క్వింటాల్ కు రూ. 2725 మద్దతు ధర లభించాలి. కానీ ప్రభుత్వం ఇంకా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల దిక్కుతోచని మక్క రైతు రెండు వేల రూపాయలకే అమ్ముకొని లబోదిబోమంటున్నారు.

ఇక వరి కొనుగోలు దగ్గర ఇదే దుర్దశ. మా ప్రభుత్వం ఉన్నప్పుడు గతేడాది ఈరోజుకు 8లక్షల 63వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసింది. ఇప్పుడున్న రేవంత్ సర్కారు ఇప్పటి వరకు కేవలం సుమారు పది, పదిహేను వేల మెట్రిక్ టన్నులు మించి కొనుగోలు చేయలేదు.

అంటే గతంలో మేము కొనుగోలు చేసిన ధాన్యంతో పోలిస్తే కేవలం 2శాతం ధాన్యం మాత్రమే కొన్నారు. వరి కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు రాలేదు, ఏ ఊరు ధాన్యం ఏ మిల్లుకు పోవాలో ఒప్పందం జరగలేదు, ధాన్యం రవాణా ఏర్పాట్లకు కూడా దిక్కులేదు. ప్రభుత్వం కట్టాలని చెప్పిన ఎర్ర రంగు సుతిలి దారం గానీ, పచ్చ రంగు సుతిలి దారం గానీ కొనుగోలు కేంద్రాలకు చేరిన దాఖలాలు లేవు.

వరి పండించిన రైతుల పరిస్థితి ఎట్లుందంటే, అంగట్లో అవ్వ అంటే ఎవనికి పెట్టినవ్ బిడ్డా అన్నట్లుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని మాయ మాటలు చెప్పి గద్దెనక్కిన తర్వాత సన్న రకాలకు మాత్రమే ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కారు. ఇప్పుడు అటు సన్నాలకు, ఇటు దొడ్డు రకాలకు బోనస్ మాట అంటుంచి మద్దతు ధర కూడా లభించని దౌర్భాగ్య స్థితిలోకి రైతులను నెట్టేశారు.


రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా సన్నబియ్యం పట్టుమని పది కిలోలు కొన్న దాఖలాలు లేవు. వడ్ల మద్దతు ధర రూ.2320 ఉంటే, ప్రభుత్వం కొనకపోవడంతో రైతులు మద్దతు ధర కంటే తక్కువకు రూ.1800-1900 లకే, అడ్డికి పావుశేరు చొప్పున అమ్ముకొని కన్నీటి పర్యంతం అవుతున్నారు.

పదేళ్ల కేసీఆర్ పాలనలో రంధి లేకుండా బతికిన రైతులను పది నెలల కాలంలో చేసిన కష్టానికి ఫలితం దక్కక అలమటించేలా చేశారు.



కేసీఆర్ పాలనలో దుక్కి దున్నినప్పటి నుంచి పంట కొనుగోలు దాకా కంటికి రెప్పలాగా రైతులను కాపాడుకుంటే, కాంగ్రెస్ పాలన రాజకీయ విష క్రీడలో, తిట్ల పురాణాల్లో మునిగి తేలుతుంటే రైతులు దిక్కులేని పక్షులై దీనంగా చూస్తున్నారు. హైడ్రాలు, మూసీలు, ఫోర్త్ సిటీ డంభాచారాలను కొంచెం పక్కనపెట్టి పంట కొనుగోలు మీద, మద్దతు ధర మీద, ఇస్తామన్న బోనస్ మీద దృష్టి కేంద్రీకరించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

పంట పెట్టుబడి కోసం ఇవ్వాల్సిన పైసలు ఎగ్గొట్టి ఇప్పటికే రైతుల నెత్తిన శఠగోపం పెట్టారు. ఇప్పుడు కొనుగోలు కూడా సరిగ్గా చేయక రైతుల ఉసురు తీయొద్దని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.





# సర్టిఫికెట్ల కష్టాలకు టాటా..

# వాట్సప్‌లో ఇస్తుంది మెటా!

- మెటా(వాట్సప్)ని ఒప్పించిన ఐటీ, ఆర్టీజీ మంత్రి నారా లోకేష్
- సర్టిఫికెట్ల జారీ, బిల్లుల చెల్లింపు, ఈ గవర్నెన్స్ సేవలు అందించనున్న మెటా
- యువగళం పాదయాత్రలో సర్టిఫికెట్ల కష్టాలు తప్పిస్తానని మాట ఇచ్చిన లోకేష్
- హామీ ఇచ్చిన 4 నెలల్లోనే కార్యాచరణ.. మెటాతో ఏపీ సర్కారు ఎంవోయూ
- పారదర్శకమైన పౌరసేవలు మరింత సులభతరం

**ఢిల్లీ,మహానాడు:**
క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే. కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఇప్పటికీ ఎడతెగని క్యూలలో నిరీక్షణ తప్పదు.

తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత ఏకరువు పెట్టారు. వాట్సప్ లో ఒక టెక్స్ట్ మెసేజ్ చేస్తే ఇంటికి, మనిషికి అవసరమైన సమస్త వస్తువులు వస్తున్నప్పుడు, సేవలు అందుతున్నప్పుడు.. ఒక సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పనులు మానుకుని మరీ తిరగాల్సిన పరిస్థితికి చెక్ పెడతామని, ప్రభుత్వంలోకి రాగానే..వాట్సప్ ద్వారా పర్మినెంట్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తోంది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారు. ప్రతి ఏటా క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా వాట్సప్ ద్వారా పొందే పద్ధతి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అలాగే వివిధ రకాల బిల్లులు వాట్సప్ ద్వారా చెల్లించేయవచ్చు. ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్ స్టా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా ప్రపంచమంతా విస్తరించిన మెటాతో కీలక ఒప్పందం కుదుర్చుకోనుంది ఏపీ ప్రభుత్వం.

ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో మెటా ప్రజలకు ప్రభుత్వం నుంచి పౌరసేవలు వాట్సప్ బిజినెస్ ద్వారా అందించేందుకు అంగీకరించింది. మెటా ఫ్లాట్ ఫాం వాట్సప్ బిజినెస్ ద్వారా ఇకపై క్యాస్ట్, ఇతరత్రా సర్టిఫికెట్లు వేగంగా, సులభంగా పొందేందుకు వీలు అవుతుంది. అలాగే నకిలీలు, ట్యాంపరింగ్ అవకాశం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల జారీ ఉంటుంది. మెటా నుంచి కన్సల్టేషన్ టెక్నికల్ సపోర్ట్, ఈ గవర్నెన్స్ అమలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మరిన్ని సిటిజెన్ సర్వీసెస్ ఏపీ ప్రభుత్వానికి అందించేలా మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఏపీ అధికారులు, మెటా ప్రతినిధులు ఢిల్లీలోని 1 జన్పథ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూ చేసుకున్నారు.

## మెటాతో ఎంవోయూ ఒక మైలురాయి-మంత్రి లోకేష్

మెటాతో ఎంవోయూ ఒక చారిత్రాత్మకమైన మైలురాయి అని మంత్రి లోకేష్ అభివర్ణించారు. యువగళం పాదయాత్రలో విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూసి.. మొబైల్‌లోనే ఆయా సర్టిఫికెట్లు అందిస్తాం అని హామీ ఇచ్చాను. మాట ఇచ్చినట్టే నేడు మెటాతో ఒప్పందం ద్వారా వాట్సప్‌లోనే సర్టిఫికెట్లు, పౌరసేవలు పొందేలా మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం- అని ఐటీ మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చాలా సంతోషం- మెటా ఇండియా

మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వాడుకుని వాట్సప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని సంధ్యా దేవనాథన్, వైస్ ప్రెసిడెంట్, మెటా ఇండియా ప్రకటించారు. అందరూ తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందని, మా డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమసేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

హెచ్సీఎల్ విస్తరణ, ఫాక్స్ కాన్, టీసీఎల్ వంటి గేమ్ ఛేంజర్ కంపెనీలను ఏపీకి రప్పించిన లోకేష్, మెటాతో ఒప్పందంతో తానేంటో, తన పనితీరు ఏ రేంజులో ఉంటుందో చెప్పకనే చెప్పారు. చంద్రబాబు ఈ గవర్నెన్స్ ఆలోచనలను అమలు చేయడంలో లోకేష్ జెట్ స్పీడుతో పనిచేస్తున్నారు.

ఢిల్లీలోని 1 జన్పథ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్, డైరెక్టర్ రవిగార్గ్, డైరెక్టర్ పబ్లిక్ పాలసీ నటాషా, ప్రభుత్వం తరపున ఐఏఎస్ అధికారులు యువరాజ్, ఆర్టీజీఎస్ సీఈఓ దినేష్ పాల్గొన్నారు.

7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 23, అక్టోబర్ 2024 ||


## వరదలో చిక్కుకున్న
# హీరో నాగార్జున

అనంతపురం, మహానాడు:
అనంతపురంలో నిన్న రాత్రి భారీ వర్షం కురిసింది. జనజీవనం స్తంభించిపోయింది. పండ మేరు వాగు ఉగ్రరూపం దాల్చింది. వాహనంపై మంగళవారం అటువైపు వెళ్ళిన సినీ నటుడు అక్కినేని నాగార్జున వరదలో చిక్కుకున్నారు. అనంతపురంలో ఓ నగల దుకాణం ప్రారంభోత్సవం లో ఆయన పాల్గొనాల్సి ఉంది. పుట్టపర్తి నుంచి రోడ్డు మార్గంలో అనంతపురం వెళ్తున్న సమయంలో ఆయన ప్రయాణిస్తున్న కారు వరదలో చిక్కుకుంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు మరో దారిలో పుట్టపర్తి నుంచి అనంతపురానికి ఆయనను తీసుకువెళ్ళారు. కాగా, బాధిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు యంత్రాంగం తరలించింది.



# రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై చంద్రబాబు సమీక్ష

- ప్రాజెక్టుల సత్వర పూర్తికి, భూసేకరణ సమస్యల పరిష్కారానికి రైల్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు సీఎం నిర్ణయం
- టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకుని పనులు జరుగుతున్న అన్ని ప్రాజెక్టులు మూడేళ్లలో పూర్తి చెయ్యాలన్న సిఎం
- డబ్లింగ్ సహా ఇతర ప్రాజెక్టు పనులన్నీ 4 ఏళ్లలో పూర్తి చెయ్యాలని లక్ష్యం నిర్దేశించిన ముఖ్యమంత్రి
- 72 రైల్వే స్టేషన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులు రెండేళ్లలో పూర్తి చేయాలని సీఎం ఆదేశం
- ప్రతి పాజెక్టుకు నిర్ధేశిత సమయం పెట్టుకుని పూర్తి చెయ్యాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి,
రాష్ట్రంలో చేపట్టిన అన్ని రైల్వే ప్రాజెక్టులు నిర్ధేశిత లక్ష్యంతో త్వరిత గతిన పూర్తి చెయ్యాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో మొత్తం రూ.72 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులు చేపట్టేందుకు తాము సిద్దంగా ఉన్నామని కేంద్ర రైల్వే మంత్రి తెలిపారని..దానికి అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టి, వేగవంతంగా పనులు పూర్తి చెయ్యాలని సీఎం అన్నారు.

సచివాలయంలో జరిగిన సమీక్షలో రైల్వే లైన్ల పనులు, భూసేకరణ, ఆర్థిక అవసరాలు వంటి అంశాలపై రైల్వే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిఎం సమీక్షించారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిపై ప్రత్యేకంగా చర్చించారు.

ఆయా ప్రాజెక్టుల్లో జాప్యానికి కారణాలను తెలుసుకుని పరిష్కారంపై చర్చించారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా రైల్వే ప్రాజెక్టులు పూర్తిగా పడకేశాయని....నేడు అన్ని ప్రాజెక్టులు వేగంగా పూర్తి చెయ్యాలని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పరంగా భూసేకరణ సమస్యలు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టుల సత్వర పూర్తికి, భూసేకరణ సమస్యల పరిష్కారానికి రైల్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సిఎం నిర్ణయం తీసుకున్నారు. కోటిపల్లి - నర్సాపూర్ రైల్వే లైన్ కు నాలుగు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

నడికుడి - శ్రీకాళహస్తి మార్గంలో 11 ఎకరాల భూసేకరణకు రూ.20 కోట్లు వెంటనే ఇచ్చేందుకు సిఎం అంగీకారం తెలిపారు. సత్తుపల్లి - కొవ్వూరు లైన్ కు భూ సేకరణ పూర్తి చేసి ప్రాజెక్ట్ పనులు చేపట్టాలని సిఎం ఆదేశించారు. కడప- బెంగుళూరు లైన్ అలైన్మెంట్లో



మార్పులు జరిగాయని...దీనిపై మరింత చర్చించి నిర్ణయం తీసుకోవాలని సిఎం అభిప్రాయపడ్డారు. రేణిగుంట- గూడూరు 83 కి.మీ 3వ లైన్ పనులు రూ.884 కోట్లతో చేపట్టాలని అధికారులు తెలిపారు.

ఈ ప్రాజెక్టుకు 4 నెలల్లో భూ సేకరణ పూర్తి చేసి మూడు ఏళ్లలో ప్రాజెక్టు పనులు పూర్తిచెయ్యాలని సిఎం సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే మొదలై పనులు జరుగుతున్న అన్ని రైల్వే ప్రాజెక్టులు 3 ఏళ్లలో పూర్తిచెయ్యాలని సిఎం అధికారులకు సూచించారు.

అలాగే డబ్లింగ్ పనులు నాలుగేళ్లలో పూర్తి చెయ్యాలని సిఎం తెలిపారు. గుంటూరు - గుంతకల్ డబ్లింగ్ పనుల కింద చేపట్టిన 401 కిలోమీటర్ల లైన్ పనులను 12 నెల్లలోనే పూర్తి చెయ్యాలన్నారు.

అమృత్ ప్రాజెక్టు కింద కుప్పం రైల్వే స్టేషన్ ను రూ.6.98 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని అధికారులు తెలపగా...స్టేషన్ డిజైన్లు మెరుగుపరచాని సిఎం సూచించారు. రూ.433 కోట్లతో విశాఖపట్నం స్టేషన్, రూ.24 కోట్లతో విజయవాడ గుణదల స్టేషన్ పనులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుణదల స్టేషన్ పనులను మార్చినాటికి పూర్తి చేయాలని సిఎం సూచించారు.

అలాగే, రూ.40 కోట్లతో జరగుతున్న గుంటూరు స్టేషన్ అభివృద్ధి పనులు, కర్నూలు స్టేషన్ అభివృద్ధిపనులు వెంటనే పూర్తి చెయ్యాలన్నారు. మొత్తం 72 స్టేషన్లలో రూ.3,170 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులు రెండున్నరేళ్లలో పూర్తి చెయ్యాలని సిఎం లక్ష్యంగా నిర్దేసించారు. ఎర్రుపాలెం -అమరావతి - నంబూరు రైల్వే లైన్ కు రూ.2,239 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు సిఎంకు వివరించారు.

రాష్ట్రంలో మొత్తం 390 లెవల్ క్రాసింగ్ లు ఉండగా.....ప్రస్తుతం 83 ఆర్వోబీలు ఉన్నాయని అధికారులు వివరించారు. కొన్ని చోట్ల పనులు జరుగుతున్నాయని....285 ఆర్వోబీలు మంజూరు కావాల్సి ఉందని అధికారులు వివరించారు. అదే విధంగా పలు ఇతర కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలను అధికారులు సిఎం ముందు ఉంచారు. ఆయా మార్గాలు ఏఏ ప్రాంతాల గుండా వెళుతున్నాయి అనే విషయంలో సిఎం అధికారులతో చర్చించారు.

మరికొంత సమగ్ర సమాచారంతో కొత్తలైన్ల పై చర్చించాల్సి ఉందని సిఎం అన్నారు. రాష్ట్రంలో రోడ్, రైల్, ఛార్జీలు ఎయిర్ నెట్ వర్క్లను అనుసంధానం చేస్తూ ప్రాజెక్టులు పూర్తి చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబుఅన్నారు. దీనికి అనుగుణంగా అధికారులు ప్రాజెక్టుల ప్రణాళికలు సిద్దం చేయాలని సూచించారు. ఈ సమీక్షలో మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి, రైల్వే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సత్తెనపల్లి నాయకుడు కోడెల శివరాం మంగళవారం ఉండవల్లిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శివరాం కూటమి ప్రభుత్వ నాలుగు నెలల పాలన ప్రజలలో ప్రభుత్వం పట్ల సానుకూలత తదితర రాజకీయ అంశాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వంలో తనకు కూడా అవకాశం ఇవ్వాలని, ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయానికి నరసరావుపేట, సత్తెనపల్లిలో తన వంతు కృషి చేసినట్టు తెలిపారు. ప్రభుత్వపరంగా తనకు గుర్తింపు కలిగిన పదవి ఇవ్వాలని డాక్టర్ కోడెల లోకేష్‌ను కోరారు. మీ భవిష్యత్‌ను తాను చూసుకుంటానని లోకేష్ తనకు హామీ ఇచ్చినట్టు శివరాం తెలిపారు.



విజయవాడలోని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం వారధి కార్యక్రమం నిర్వహించారు. అర్జీదారుల నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి ఫిర్యాదులు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా, చిలకపాలెం గ్రామంలో నున్న ఎన్‌ఏసీఎల్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్యం వల్ల చుట్టుపక్కల మూడు మండలాల్లోని ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, తక్షణ చర్యలు తీసుకోవాలని చిలకలపాలెం గ్రామానికి చెందిన ఆర్.రమణ ఫిర్యాదు చేశారు. అలాగే మరికొన్ని ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో వారధి సమన్వయకర్త కిలారు దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## రోజూ పారిశుద్ధ్య పనుల పరిశీలన

- ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట, మహానాడు:స్థానిక కోడెల శివప్రసాద్‌రావు స్టేడియంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదాచారాకులకు, ఆటలు ఆడే పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. స్వయంగా స్టేడియం ప్రాంగణంలో గడ్డి నివారణ మందులు స్ప్రే చేశారు. పట్టణం లో ప్రతి రోజు పర్యటిస్తా... పారిశుద్ధ్య పనుల్లో లోపాలు జరిగితే సాహించిదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ కృష్ణ, వాసిరెడ్డి రవీంద్ర, అల్లూరి కోటి, శేఖర్, చంద్రమౌళి, కన్నెధర రాజు, దండా శివరామకృష్ణ, జాగార్లమూడి హనుమంతరావు మోహనరావు, శానిటేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్: ఆహార, ఆహరేతర రంగంలో పేరొందిన హిందుస్థాన్ యునిలివర్ లిమిటెడ్ కంపెనీకి చెందిన గ్లోబల్ ప్రొక్యూర్ మెంట్ మేనేజర్, ట్రోపికల్ ఆయిల్స్, విజయ రామస్వామి, జనరల్ మేనేజర్ హర్ష మరాతే ఈ రోజు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కార్యాలయంలో కలవడం జరిగింది.



బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో పోరాట యోధుడు కొమరం భీం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ మహనీయుడి చిత్రపటానికి పలువురు నేతలు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.



బీజేపీ భీష్మాచార్యుడు లాల్‌కృష్ణ అద్వానీని సన్మానిస్తున్న ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి



## మెట్రో రైలు ప్రాజెక్టులపై
# త్వరగా నిర్ణయం తీసుకోండి

- రెండోరోజు ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రికి మంత్రి నారాయణ అభ్యర్థన

న్యూఢిల్లీ:మహానాడు:
న్యూఢిల్లీలో రెండోరోజు ఏపీ మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి నారాయణ పర్యటించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో మంగళ వారం మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ సమావేశమయ్యారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులు ముందుకు తీసుకువెళ్లే అంశాలపై కీలక చర్చ జరిగింది.

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన రెండు ప్రాజెక్టులపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా నారాయణ కోరారు. విజయవాడ మెట్రో ను రాజధాని అమరావతి కి అనుసంధానించే ప్రతిపాదనలు కూడా ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు ఖట్టర్ దృష్టికి తీసుకు వెళ్ళారు. అమృత్ 2 పథకం గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అమలుకు నోచుకోలేదని..ఆ పథకాన్ని ఇప్పుడు అమలుకు ఉన్న మార్గాలపై ఇరువురు మధ్య కీలక చర్చ జరిగింది. మంత్రి నారాయణ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి ఖట్టర్ సానుకూలంగా స్పందించారు.



## అసత్య ఆరోపణలు చేసిన
# వారిని వదిలిపెట్టను

- మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్, మహానాడు: తన వ్యక్తిత్వం పైన ఎలాంటి ఆధారాలు లేని అసత్య ఆరోపణలు చేస్తున్న వారిని వదిలిపెట్టేది లేదన్న కేటీఆర్ హెచ్చరించారు. మంత్రి కొండ సురేఖపై తాను వేసిన పరువు నష్టం దావాపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి నీచమైన ప్రయత్నాలకు వ్యతిరేకంగా బలమైన స్టాండ్ తీసుకున్నట్టు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాతో ఏమన్నారంటే... ఇప్పటిదాకా ఇలాంటి వ్యాఖ్యలను వదిలిపెట్టినా, ఇక పైన మీడియా, సోషల్ మీడియాలో చేసే ఇలాంటి నీచమైన ప్రచారాన్ని వదిలిపెట్టేది లేదన్న కేటీఆర్ తెలిపారు.

ఒక ప్రజాప్రతినిధిగా సుదీర్ఘకాలంగా ప్రజా జీవితంలో ప్రజల తాలూకు అంశాలకే తాను ప్రాధాన్యత ఇచ్చాను.. ఇతరులపై వ్యక్తిగత ఆరోపణలు, నీచమైన వ్యాఖ్యలు ఏనాడూ చేయలేదు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా నీచమైన వ్యాఖ్యలు చేస్తామంటే ఊరుకునేది లేదు.. రాజకీయ విమర్శల పేరు చెప్పి, ఎలాంటి ఆధారాలు లేకుండా నీచమైన వ్యాఖ్యలు చేసే వారికి కొండా సురేఖ పై వేసిన 100 కోట్ల రూపాయల పరువు నష్టం దావా ఒక గుణపాఠం కావాలి. న్యాయస్థానాల్లో సత్యం గెలుస్తుందన్న నమ్మకం నాకున్నది.




ప్రకాశం జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మంత్రి గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కలెక్టర్ తమీం అన్సరియా



హైదరాబాద్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రతినిధి బృందం అంబర్పేట నియోజకవర్గం మూసి పరివాహక ప్రాంతం, కృష్ణానగర్ గొల్నాక తదితర ప్రాంతాల్లో పర్యటించింది. పార్లమెంట్ సభ్యులు ఎం.రఘునందన్ రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, అజయ్ కుమార్, స్థానిక కార్పొరేటర్ లు, బిజెపి స్థానిక నాయకులు కలిసి మూసి పరిహార ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలను కలుసుకొని వారికి భరోసా భరోసా ఇచ్చారు.



రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డిని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 23, అక్టోబర్ 2024 ||


## హైదరాబాదులో బోర్డు తిప్పేసిన మరో రియల్ కంపెనీ

● **జనాలకు స్పెక్ట్రా కుచ్చుటోపి**

హైదరాబాద్,

స్పెక్ట్రా రియల్ ఎస్టేట్ అనే సంస్థ బోర్డు తిప్పేసింది. తక్కువ ధరలే ప్లాట్లు ఇస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్న ఈ కంపెనీ వంద కోట్లలకు పైగా వసూళ్లు చేసినట్టుగా తెలుస్తోంది. అయితే నెలలు గడిచిపోతున్నా ప్లాట్లు ఇవ్వకపోవడం తమ డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులంతా ఆ కంపెనీ కార్యాలయం ఉన్న ఎల్బీనగర్ లో ఆందోళనకు దిగారు.



స్పెక్ట్రా రియల్ ఎస్టేట్ సంస్థ ఫామ్ ల్యాండ్స్, హెచ్ఎండీఏ ప్లాట్లు అమ్ముతామని ఏజెంట్లను పెట్టుకుని విస్తృతంగా ప్రచారం చేసుకుంది. మొదట్లో పెద్ద ఎత్తున లగ్జరీ కార్యక్రమాలు నిర్వహించింది. ఏజెంట్లకు ఆడికార్లు వంటివి బహూకరించింది. ఈ బిల్డప్ చూసి భారీగా భూములున్నాయని చాలా మంది అనుకున్నారు. పెద్ద ఎత్తున రిటర్న్ వస్తాయని చెప్పి ప్లాట్ల కోసం డబ్బులు కట్టించుకున్నారు. ఏవో ఒప్పంద పత్రాలు ఇచ్చారు కానీ అందులో భూమి, ప్లాట్ల వివరాలు లేవు.

మూడేళ్ల నుంచి వారి కార్యకలాపాలు తగ్గిపోయాయి. డబ్బులు కట్టిన వారు తమ ప్లాట్లు తమకు ఇవ్వాలని అడుగుతున్నా స్పందించడం లేదు. చివరికి వారు స్పెక్ట్రా కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. తక్కువ ధరకు ప్లాట్లు అని చెబితే సర్వం పోగొట్టుకున్న కుటుంబాలు లబోదిబోమంటున్నాయి.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..

● **మంత్రి సత్య కుమార్ యాదవ్**

ధర్మవరం, మహానాడు:

అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ధర్మవరం చెరువు తోపాటు గోట్లూరు చెరువు, కనగని పల్లి చెరువులు ఏర్లు పొంగిపొర్లుతున్న చెరువుల్ని మంత్రి సత్య కుమార్ కార్యాలయ సిబ్బంది పర్యవేక్షించింది. అలాగే ధర్మవరం మండలం నడిమిగడ్డపల్లి తండాలో వి.అప్ప నాయక్ అనే రైతు అయిదు ఎకరాలలో సాగుచేసిన ద్రాక్ష తోట, దర్శనమల, ఏలుకుంట్ల, ముదిగుబ్బ, నర్సింపల్లిలలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి చాలా వరకు పంట నష్టం వాటిలిందని మంత్రి కార్యాలయ సిబ్బంది ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి వివరించారు. ఆయన వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్లో సంప్రదింపులు జరిపి ఈ వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం కలగకుండా చూడాలని అధికారులను కోరారు, అలాగే పలుచోట్ల రైతులు సాగుచేసిన పంటలు తీవ్రంగా దెబ్బ తినడంతో, నష్టపోయిన



రైతుల వివరాలు సేకరించి వారందరికీ ప్రభుత్వం తరపున ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## పోలీస్ శాఖకు నిధులివ్వని మాజీ సీఎంకు కూటమిపై మాట్లాడే హక్కు లేదు

● **హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత**

మంగళగిరి, మహానాడు:

నేరస్తులు, నేర చరిత్ర కలిగినవారు అధికార ముసుగులో వ్యవస్థల్ని దుర్వినియోగం చేసిన వారు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడటం సిగ్గు చేటుని హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. విజనరీ చంద్రబాబునాయుడు తన విజన్తో పోలీస్ వ్యవస్థతో సహా వ్యవస్థలన్నిటినీ పునరిద్ధరిస్తుంటే బాబాయిని చంపించిన వారు, గత ఐదేళ్లలో మహిళలపై జరిగిన వేల నేరాలపై స్పందించని పులివెందుల ఎమ్మెల్యే ఇప్పుడు మాట్లాడు తున్నారని ఆమె విమర్శించారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే... 2014-2019 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు శాంతి భద్రతల రక్షణ కోసం టెక్నాలజీని ఉపయోగించేలా పోలీస్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారు. 2014-2019 మధ్య సీసీటీఎన్ఎస్‌లో డేటా అప్లోడ్ చేయడంలో దేశంలోనే నెంబర్ వన్ గా ఉంది. జన సమూహం ఎక్కువగా ఉండే చోట ఫింగర్ప్రింట్స్ సిస్టం కిట్ తో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులని గుర్తించటం సులువయ్యేది.

జగన్మోహన్రెడ్డి వచ్చాక ఫింగర్ప్రింట్స్ సిస్టం మైంటెనెన్సు కోసం ఐదేళ్ల కాలానికి 10 కోట్లు ఖర్చు పెట్టకుండా ఆ వ్యవస్థని మూలన పెట్టిన వ్యక్తి ఈ రోజు శాంతి భద్రతల గురించి మాట్లాడటం సిగ్గు చేటు. క్రైమ్ స్పాట్ వెహికల్స్, నిందితులని త్వరగా పట్టుకోవటానికి ఉపయోగపడే ఫోరెన్సిక్ కిట్ వీటన్నిటికి



ఐదేళ్ల కాలం పాటు డబ్బులివ్వని పరిస్థితి. చంద్రబాబు నాయుడు హయాంలో సుమారు అత్యాధునిక సాంకేతికత కలిగిన 14 వేల సీసీ కెమెరాలను ఇన్స్టాల్ చేశారు. వీటికి కూడా ఐదేళ్ల కాలం పాటు మైంటెనెన్సు లేక అవి పని చేయని దుస్థితి. జగన్ రెడ్డి ఇంటి చుట్టూ 12 కోట్లతో ఫెన్సింగ్ వేసుకుంటారు కానీ రాష్ట్ర భద్రత కోసం 10 కోట్ల రూపాయలు ఇవ్వటానికి చేతులు రాలేదని మండిపడ్డారు. పోలీస్ శాఖ రూ.

జగన్ రెడ్డి పాలనలో పోలీసులకు ఇవ్వాల్సిన డీఏలు, సరెండర్ లీవులకి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా పోలీస్ డిపార్ట్మెంట్ కి 700 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టడమే కాకుండా సీసీ కెమెరాలను కంట్రోల్ చేసే ఫాల్కన్ వెహికల్స్, హాక్ వెహికల్స్ ను, ప్రాపర్టీ ఐడెంటిఫికేషన్ సిస్టం, ఈ బీట్స్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు, అప్పా , గ్రే హౌండ్స్ వీటన్నిటినీ నిర్వీర్యం చేసారన్నారు.

కేవలం అమరావతిలో ఉందన్న అక్కసుతో జగన్ రెడ్డి ఫోరెన్సిక్ ల్యాబ్ నిర్మాణాన్ని నిలిపేశారని, పోలీస్ స్టేషన్ లోనే దొంగలు పడ్డ చందాన తయారు కర్నూల్ జిల్లా తాళ్లూరు పోలీసు స్టేషన్‌లో 75 లక్షల విలువ చేసే వెండి మాయమయిందని అన్నారు.

2019-2024 మధ్య దేశంలో ఎక్కడ డ్రగ్స్, గంజాయి పట్టుబడ్డా ఆ మూలాలు ఆంధ్ర నుంచి అన్నది అందరికీ తెలిసిన వాస్తవం. ఆఫ్ఘనిస్తాన్, బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్స్, గంజాయి రవాణాలో వైసీపీ నేతల హస్తముంది. సెబ్ పేరుతో కాలయాపన చేసి రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చారు. జగన్ రెడ్డి చేసిన పాపాలు రాష్ట్రాన్ని శాపంలా వెంటాడుతున్నాయి. జగన్ రెడ్డి హయాంలో నడిరోడ్డు మీద హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగేవి. జగన్ రెడ్డి ఇంటికి కూత వేటు దూరంలో గంజాయి బ్యాచ్ అత్యాచారం చేస్తే ఒక్క మాట మాట్లాడలేదు. జగన్ రెడ్డి పాలనలో ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం మహిళలు, చిన్నారుల మీద 2,04,418 నేరాలు నమోద య్యాయి. ఐదేళ్లపాటు జరిగిన నేరాలలో ఒక్క సంఘటనపై మాట్లాడని వ్యక్తి ఇప్పుడు శవ రాజకీయం కోసం ప్రాకులాడడానికి సిగ్గు పడాలన్నారు.

బెంగళూరులో రెస్ట్ తీసుకుంటూ విజిటింగ్ కి రాష్ట్రానికి వచ్చే జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు గురించి, లోకేష్ గురించి, పవన్ కల్యాణ్ గురించి మాట్లాడటం సిగ్గు చేటు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులలో ఉన్నా చంద్రబాబు నిధులిచ్చి పోలీస్ డిపార్ట్మెంట్ ని పటిష్ఠం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రం కోసం ఏం చేస్తుందో ప్రజలందరూ చూస్తున్నారని అన్నారు.

## జగన్ రెడ్డి రక్త దాహానికి ఇంకెంతమంది బలికావాలి?

- **తిరుపతి జిల్లాలో టీడీపీ నేత దారుణహత్యను ఖండిస్తున్నాం**
- **చట్టప్రకారం నిందితులను కఠినంగా శిక్షిస్తాం**
- **టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు యాదవ్**

అమరావతి, మహానాడు:

తిరుపతి జిల్లా, చిల్లకూరు మండలం, నాంచారంపేటలో టీడీపీ నేత హరిప్రసాద్ దారుణహత్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఐదేళ్ల విధ్వంస పాలనను ప్రజలు ఛీ కొట్టడంతో జీర్ణించుకోలేని వైసీపీ రౌడీ మూకలు తెలుగుదేశం క్యాడర్ పై దాడులు, హత్యలకు తెగబడుతున్నారని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామంలోని పొలం విషయంలో టీడీపీ వర్గీయులతో గొడవ పడి కక్ష గట్టి ఈ హత్య చేశారు. హరిప్రసాద్ ఇంట్లో నిద్రపోతుండగా వైసీపీ నేత రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో దాడికి తెగబడ్డారు.



హరి ప్రసాద్‌పై పెట్రోల్ పోసి దారుణంగా హతమార్చారు. అదే సమయంలో ఇంట్లో ఉన్న వారిపైన రాడ్లు, కర్రలతో దాడి చేసి గాయపరిచారు. టీడీపీకి చెందిన కాటయ్య ఇంటిపైనా వైసీపీకి చెందిన మధు, అతని అనుచరులు దాడి చేసి బీభత్సం సృష్టించారు. రాజకీయ కక్షలు, హత్య రాజకీయాలు చేయడంలో జగన్ రెడ్డినే వైసీపీ క్యాడర్ ఆదర్శంగా తీసుకుంటోంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం. బాధిత కుటుంబాలకు అండగా నిలబడతాం. వైసీపీ రౌడీల దాడిలో గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.



## కాలువల అభివృద్ధికి రూ.7.73 కోట్లు మంజూరు

● **ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

గుడివాడ, మహానాడు:

గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్, డ్రైనేజీ కాలువల అభివృద్ధికి రూ.7.73 కోట్ల నిధులు మంజూరైనట్టు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. ఇరిగేషన్... డ్రైనేజీ కాలువల అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే రాము స్వగృహంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నెహ్రోలి, మోటూరు ఛానల్, భూమికోడు తదితర కాల్వలు... డ్రైన్లలో జరగనున్న అభివృద్ధి పనుల వివరాలను ఎమ్మెల్యే కు అధికారులు వివరించారు.

పూర్తి నాణ్యతతో కాలువల్లో అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కాలువల్లో ఇటీవల జరిగిన పనులపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా అభివృద్ధి పనులు చేస్తే సహించేది లేదని, బాధ్యతతో వర్కులు జరిగేలా పర్యవేక్షించాలని అధికారులతో ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ..ఐదేళ్లుగా కాలువల్లో కూడిక తీత పనులు చెయ్యకపోవడంతో, రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. రూ.6.03 కోట్లతో డ్రైనేజీలు, రూ.1.70 కోట్లతో ఇరిగేషన్ కాలువల్లో పూడికతీత పనులు జరుగనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఇరిగేషన్ డి.ఈలు భరత్, శ్రీను, డ్రైనేజీ డి.ఈ గణపతి, ఏఈలు కుమార్, అనిల్, బేగ్, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలకు అత్యంత ప్రాధాన్యం

● **ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

జగ్గయ్యపేట, మహానాడు: జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో జీ.వి.జే బాయ్స్ హై స్కూల్ లో మంగళవారం ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి పాఠశాలల అండర్ 14 /అండర్ 17 బాలికలు, బాలుర కబడ్డీ పోటీలు నిర్వహించారు. వీటిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సెలెక్ట్ చేయను న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాజరై, రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులను ప్రోత్సహి స్తుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని పాఠశాల స్థాయి నుండి క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. క్రీడలు శారీరకంగానే కాకుండా ఏకాగ్రతను పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కౌన్సిలర్లు కంచేటి గీతారాణి, పేరం సైదేశ్వర రావు నాయకులు పితాని శ్రీనాథ్, చిట్టూరి రమేష్, చెన్న బాలకృష్ణ, కట్ట నవీన్, వివిధ పాఠశాలల క్రీడా ఉపాధ్యాయులు, స్కూలు యాజమాన్యం పాల్గొంది.






## టిడ్కో ఇళ్లపై ప్రశ్నించినందుకు దోపిడీ చేయించిన భీమవరం మాజీ ఎమ్మెల్యే

- **లోకేష్‌తో ఫోటో దిగినందుకు డబ్బులు ఎగ్గొట్టి తప్పుడు కేసులు బనాయింపు**
- **ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసినందుకు.. విడదల రజినీకి ఈర్ష్య**
- **విద్యార్థులపై తప్పుడు కేసులు పెట్టించి కక్షతీర్చుకున్న వైనం**
- **ఎన్నికల్లో టీడీపీకి అనుకూలంగా పనిచేసినందుకు నర్సరీలో కలుపుమందు కొట్టిన వైసీపీ నేతలు**
- **పెళ్లికి ఒప్పుకోలేదని చంపేశారు.. విచారణ చేయని పోలీసులు.. బాధితులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు**

మంగళగిరి, మహానాడు:

టిడ్కో ఇళ్లపై గతంలో అప్పటి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను ప్రశ్నించినందుకు తన ఆఫీసు, ఇంటిపైకి దొంగలను పంపి లూటీచేయించారని.. దీనిపై విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భీమవరంకు చెందిన విలేకరి షేక్ ఆలీ ఉషేన్ మంగళ వారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో నేతలకు విజ్ఞప్తి చేశారు. అర్జీ స్వీకరించిన మంత్రి సవిత, ఎన్టీఆర్ టీడీపీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, జెడ్.శివప్రసాద్‌లు అర్జీని స్వీకరించి విచారణకు ఆదేశించారు. అలాగే వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేశారు.

- ధర్మవరానికి చెందిన రంగం ఆంజనేయులు విజ్ఞప్త చేస్తూ.. తాను లోకేష్‌తో ఫోటో దిగినాని చెప్పి పట్టు చీరలు ఇచ్చినందుకు తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వకుండా అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రోద్భలంతో వారి అనుచరులు తనను కొట్టి ఇబ్బంది పెట్టారని.. అక్రమ కేసులతో వేధించారని.. వారి నుండి డబ్బులు ఇప్పించి తనపై అక్రమ కేసులు తొలగించి న్యాయం చేయాలని వేడుకున్నారు. అలాగే తన వద్ద పట్టు చీరలు కొనుగోలు చేసిన కందికుంట గాయత్రీ డబ్బులు అడుగుతుంటే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మనుషులతో బెదిరిస్తున్నారని దాదాపు ఆమె నుండి రూ. 78 లక్షలు రావాలని తన డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని కోరారు.
- కొత్త సంవత్సరం వేడుకల్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తుండగా ప్రస్తుత మాజీ మంత్రి విడదల రజని అప్పుడు ఈర్ష్యతో తమపై అక్రమకేసులు పెట్టిందని.. 60 మందిని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి 30 మందిపై తప్పుడు కేసులు బనాయించారని.. తామంతా విద్యార్థులమని తమపై ఉన్న కేసు వలన చదువులకు ఇబ్బందిగా మారిందని దయచేసి తప్పుడు కేసులు తొలగించాలని గుంటూరుకు చెందిన బాధిత విద్యార్థులు వాపోయారు.
- నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం సదురు గ్రామానికి చెందిన ఎస్. అబ్దుల్ ఖాదర్ విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని కొందరు ఆక్రమించుకుని నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రర్ చేయించుకున్నారని.. కబ్జాకోరుల దొంగ రిజిస్ట్రర్ ను రద్దు చేసి న్యాయం చేయాలని ఖాదర్ విజ్ఞప్తి చేశారు.
- తన కుమారుడు పెళ్లికి ఒప్పుకోలేదని.. అయ్యంకి గ్రామానికి చెందిన పత్తిపాటి పద్మ పగబట్టిందని.. తన కొడుకును ఉరివేసి చంపారని.. పోస్టుమార్టం చేసి 84 రోజులు అయినా ఎటువంటి రిపోర్టు ఇవ్వకపోగా.. ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. తన కొడుకు మృతిపై విచారించి తనకు తగు న్యాయం చేయాలని కృష్ణా జిల్లా మొవ్వ మండలం అయ్యంకి గ్రామానికి చెందిన రాజులపాటి సుందరమ్మ విజ్ఞప్తి చేశారు.
- కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఊబలంక, రావులపాలెం గ్రామాల ప్రజలు అర్జీ ఇస్తూ.. ఉబలంక గ్రామ ఇసుక ర్యాంప్ నుండి ఊబలంక – రావులపాలెం మెయిన్ రోడ్డు గుండా ఇసుకను తరలించడంతో వాడపల్లి ఆలయానికి వచ్చే భక్తులకు అలాగే ర్యాలిలోని జగన్మోహిని కేశవ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందిగా ఉందని.. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. అలాగే గ్రామప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారని.. లారీల తరలింపునకు ఇతర మార్గం చూడాలని ఆ గ్రామాల ప్రజలు వేడుకున్నారు.
- కాపు కార్పొరేషన్ విదేశీ విద్యా దీవెన బాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ.. గత టీడీపీ ప్రభుత్వం చివర్లో జరిగిన వెరిఫికేషన్‌కు సంబంధించి ఇప్పటివరకు డబ్బులు జమకాలేదని.. 1100 మంది బాధితులు ఉన్నారని.. కోర్టుకు వెళితే 10 మందికి అమౌంట్ ఇచ్చారని పెండింగ్ లో ఉన్న రూ. 93 కోట్లు రిలీజ్ చేసి మిగిలిన వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.
- పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం కొండవీడు గ్రామానికి చెందిన పలువురు దళిత రైతులు విజ్ఞప్తి చేస్తూ తమ పూర్వికుల నుండి సాగుచేసుకుం టున్న భూమికి పాసుపుస్తకాలు ఇవ్వాలని గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు అర్జీలు పెట్టుకున్నా పట్టించుకోకపోగా.. వైసీపీనేతలు తమ భూములను కొట్టేసేందుకు యత్నించారని.. వైసీపీ నేతల వలన అనేక ఇబ్బందులు పడ్డామని.. బాధితులు గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశారు.
- 2019 ఎన్నికల్లో వైసీపీకి వ్యతిరేకంగా పనిచేశానన్న కక్షతో తన నర్సరీలో కలుపు మంది చల్లి 20 లక్షల వరకు నష్టం వాటిల్లేలా చేశారని.. దానికి కారకులైన వారిని శిక్షించి వైసీపీ నేతల వలన నష్టపోయిన తనకు న్యాయం చేయాలని ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం దామరచర్ల గ్రామానికి చెందిన వెల్లంకి సురేష్ గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశారు.
- గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేవలన సంబంధం లేని వ్యక్తులకు తమ భూములు ఎక్కించారని.. దాన్ని సరిచేయాలని పలువురు అభ్యర్థించగా.. పండ్ల వ్యాపారం చేసుకుంటూ.. చంద్రబాబు పుంగనూరుకు వస్తున్నప్పుడు ఆయనకోసం ఎదురు చూస్తున్న తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడంతో తాను పూర్తిగా ఆర్థికంగా నష్టపోయానని తనకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని సదుం గ్రామానికి చెందిన ఎస్. మస్తాన్ విజ్ఞప్తి చేశారు. ఆదికవి నన్నయ్య యూనివర్శిటీలో 2006 నుండి అవుట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందని యూనివర్సిటీ ఉద్యోగులగా లేదా.. కాంట్రాక్టు ఉద్యోగాలు మార్చాలని పలువురు సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 23, అక్టోబర్ 2024 ||







**అమరావతి డ్రోన్ సమ్మిట్ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లలో వివిధ అవసరాలకు ఉపయోగించే డ్రోన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**



































జనం గుండె చప్పడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 23, అక్టోబర్ 2024 ||

మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మంగళవారం గుంటూరు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా గార్డెన్స్‌లోని మాజీ రాజ్యసభ సభ్యుడు, ఎలమంచిలి శివాజీ నివాసానికి విచ్చేసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు ప్రజల్లో ఎన్డీఏ ప్రభుత్వం పట్ల సానుకూలత, జెమిలీ ఎన్నికలపై సమాలోచనలపై వీరిద్దరి మధ్య సుదీర్ఘ చర్చ నడిచినట్టు సమాచారం.








## సమాజ అభివృద్ధిలో కమ్మవారి పాత్ర గొప్పది

● మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

అమరావతి, మహానాడు:

సమాజ అభివృద్ధిలో కమ్మవారి పాత్ర గొప్పదని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. మోతడక గ్రామంలో మంగళవారం కాకతీయ కన్వెన్షన్ సొసైటీ వారితో నిర్మితమైన సీనియర్ సిటిజన్స్ కంఫర్ట్ హెూం శ్రీ నిలయం ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. వ్యాపారాలు అభివృద్ధి తో పాటు సంపాదించిన సంపాదనలో ఎంతో కొంత సమాజం కోసం ఉపయోగపడాలన్న మహెూత్తర లక్ష్యంతో ముందుకు వెళ్లడంలో వారు గొప్పవారు అని కొనియాడారు. ఇందులో భాగంగానే ఇలాంటి కన్వెన్షన్ సెంటర్లు, సేవా కార్యక్రమాలు వృద్ధుల ఆశ్రమాలు నెలకొల్పడం కమ్మవారి కే సాధ్యమని వెంకయ్య నాయుడు కొనియాడారు





అభివృద్ధి చెందుతున్న రాజధాని అమరావతిలో నేడు ప్రారంభిస్తున్న సీనియర్ సిటిజన్స్ భవన నిర్మాణం ప్రఖ్యాతి గడిస్తుందని, ప్రజల అవసరాలు తీరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్మవారి ఆలోచనలు బ్రాహ్మణుల వర్గాల ఆలోచనలు ముందుచూపుతో కూడుకొని ఉంటాయన్నారు. కష్టపడి వ్యాపారాలు చేయడం, వారి కుటుంబాల అభివృద్ధి చేసుకోవడం, అన్ని దేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తూ సొంత ప్రాంతాల అభివృద్ధికి పాటుపడడం, సమాజ హితం కోరడం, కమ్మ సంఘం కు మాత్రమే సాధ్యమని అన్నారు. ఇదే స్ఫూర్తిని రాబోయే తరాలకు కూడా అందించాలని ఆయన కోరారు.


ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, ఎరపతినేని శ్రీనివాస్, భాష్యం ప్రవీణ్, గల్లా మాధవి, నజీర్ అహ్మద్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కామినేని శ్రీనివాస్, నన్నపనేని రాజకుమారి, కాకతీయ కన్వెన్షన్ సొసైటీ కమిటీ పెద్దలు, కమ్మ జన ప్రముఖులు, పలువురు హాజరయ్యారు.

తెలంగాణ జర్నలిస్టు అమర్‌కు పదవులిచ్చి

## ఏం సాధించారో విచారణ చేయండి

● సర్కారుకు ఏపీజేయూ డిమాండ్

విజయవాడ, మహానాడు: అనాది నుండి పత్రికా రంగానికి పట్టుకొమ్మ, జర్నలిజానికి రాజధానిగా ప్రసిద్ధి చెందిన విజయవాడలోను, ఆంధ్రప్రదేశ్ లోను అనేకమంది ఉద్ధండులైన ప్రముఖ జర్నలిస్టులు ఉండగా, రాష్ట్ర విభజన




సమయంలో ఆంధ్ర జర్నలిస్టులపై విషం కక్కిన తెలంగాణ పాత్రికేయుడు అమర్‌ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారుగా నియమించడం, హైదరాబాద్ లో ఉంచి, ఆయనకు ముగ్గురు పీఆర్వోలు, ఇతర సిబ్బంది, ఖర్చులు భరించి ఆనాటి ప్రభుత్వం ఏమి సాధించిందో విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా(ఏపీజేయూ) ప్రభుత్వాన్ని కోరింది.




గడచిన ఐదేళ్ల పాలనలో రాష్ట్రం నుండి అనేక కష్టనష్టాలకు వోర్చి ప్రచురిస్తున్న చిన్న, మధ్యతరహా పత్రికలకు నిధుల కొరత పేరుతో కనీస ప్రకటనలు కూడా ఇవ్వకుండా ఆనాటి ప్రభుత్వం వేధించిందని ఏపీజేయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాలే వాసుదేవ నాయుడు, చలాది పూర్ణచంద్రరావులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు మంగళవారం విజయవాడలో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

వాస్తవానికి ఊరుపేరు కూడా వినని రెండు స్థానికేతర పత్రికలకు ఆ జాతీయ సలహాదారు వత్తిడి మేరకు ప్రతినెలా ఒక్కొక్క దానికి రూ.40 వేలకు తగ్గకుండా, అలాగే ప్రతి ప్రత్యేక రోజుల్లోను, నాటి ముఖ్యమంత్రి బటన్ నొక్కే కార్యక్రమం ఉన్న రోజుల్లో ఒక్కొక్క దానికి లక్ష నుండి లక్షన్నర రూపాయల విలువైన ప్రకటనలు జారీ చేశారని తెలిపారు. దీని వలన భారీగా ప్రజాధానం వృథా జరిగిందన్న అధికార వర్గాల సమాచారం మేరకు సమగ్ర దర్యాప్తు చేయాలని వారు ఈ సందర్భగా ప్రభుత్వాన్ని కోరారు. ఏసీబీ, లేదా విజిలెన్స్ ద్వారా విచారించాలని అభ్యర్థించారు.






## 'దొనకొండ'కు త్వరలో పారిశ్రామిక సొగసు!

● సీఎం, కేంద్ర మంత్రిని కలిసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

మంగళగిరి, మహానాడు:

ప్రకాశం జిల్లాలోని దొనకొండకు త్వరలో పారిశ్రామిక సొగసు రానుంది. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కేంద్ర మంతి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి ఆ ప్రాంత అభివృద్ధి విషయమై చర్చించారు. మంగళగిరి సికె కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన డ్రోన్ సమ్మిట్‌లో లక్ష్మి పాల్గొ న్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో దొనకొండ విమానాశ్రయం అభివృద్ధిపై చర్చించారు. విమానాశ్రయ నిర్మాణం సాధ్యా సాధ్యాలను వివరించారు. ఈ సందర్భంగా దొనకొండ వెనుకబడిన ప్రాంతమని, వలసలను నివారించే లక్ష్యంతో విమానాశ్రయానికి కేటాయించిన 354 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని డాక్టర్ లక్ష్మి కోరారు. ముఖ్యంగా పౌర విమానయాన అనుబంధ కేంద్రంగా వెనుకబడిన ఈ ప్రాంతాన్ని వినియోగించు కోవాలని, తద్వారా పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు అందించి యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్మి కోరారు. దర్శి ప్రాంత ప్రజల చిరకాల వాంఛగా ఉన్న దొనకొండ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు కృషి చేయాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. దొనకొండలో విమానాశ్రయ ప్రాంతానికి కేటాయించిన స్థలాన్ని అనుబంధ వర్క్ షాప్‌గా వినియోగించుకొని పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు.

దీనిపై సానుకూలంగా స్పందించిన రామ్మోహన్ నాయుడు సంపూర్ణ నివేదికతో అధికారులతో కలిసి రావాలని కోరారు. దొనకొండ ప్రాంత అభివృద్ధికి పౌర విమానయాన శాఖ మంత్రిగా ఎలా చేస్తే బాగుంటుంది, ఆ ప్రాంతానికి ఆ ప్రాంత ప్రజలకు మేలు జరుగు తుందో అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుందా మని, త్వరలో ఇందుకు సంబంధించిన సమావేశాన్ని నిర్వహిద్దామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి మంత్రి రామ్మో హన్ నాయుడు హామీ ఇచ్చారు. దీనిపై లక్ష్మి మాట్లాడుతూ దొనకొండ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తే వలసలు నివారించగలుగుతామని అన్నారు.



## వరద బాధితుల కోసం విరాళాలు

ఉండవల్లి, మహానాడు: ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసి పలువురు విరాళాలు అందజేశారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో రూ.7,40,116 విరాళాన్ని అందజేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయాల రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు యు.రఘుబాబు ఆధ్వర్యంలో రూ.1,10,000 విరాళం అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు తమవంతు సాయం అందించిన దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.





వంగవీటి రాధాను పరామర్శించిన

## మంత్రి నారా లోకేష్

అమరావతి, మహానాడు: ఇటీవల అస్వస్థతకు గురై కోలు కుంటున్న మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని విజయవాడ చేరుకున్న మంత్రి.. అనంతరం తాడేపల్లి ప్రాతూరులోని వంగవీటి రాధా ఇంటికి స్వయంగా వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. వంగవీటి రాధాకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించారు.

## భారీ వర్షాలు... అప్రమత్తంగా ఉండాలి

● కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, మహానాడు: జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, వంకల కింద ఉన్న లోతట్టు ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ హెచ్చరించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో కూడా భారీ వర్షం కురుస్తుండడంతో ఆ జిల్లా నుంచి జిల్లాకు వచ్చే వాగులు, వంకల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే సోమవారం రాత్రి భారీ వర్షం కురిసిందని, జిల్లాలో చెరువులు, వాగులు కింద ఉండే లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కలెక్టర్ సూచించారు.

ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపడానికి, గిరిజనుల హక్కులు కాపాడటానికి 'జల్ జంగిల్ జమీన్' నినాదంతో పోరాడిన యోధుడు కొమురం భీం అని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.






జిల్లాకే ప్రతిష్ఠాత్మకమైన అంబేద్కర్ కాంస్య విగ్రహానికి 100 మీటర్ల దూరంలో ఏర్పాటుచేసిన బ్రాందీ షాపును తక్షణమే తొలగించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్ ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం కాకినాడ జిల్లా కలెక్టరేట్లోని జేసీ ఛాంబర్ లో జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రాన్ని ఆర్పిఐ నేతలు అందించారు.





## వాషింగ్టన్ డీసీలో ఘనంగా అట్లతద్దె వేడుకలు

● ఉయ్యాలలు ఏర్పాటుచేసి వాయినాలు, గోరింటాకు పంపిణీ

● ఉత్సాహంగా పెద్దఎత్తున పాల్గొన్న మహిళలు

● అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు

వాషింగ్టన్ డీసీ,

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను పరి రక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని జీడబ్ల్యూటీసీఎస్ పూర్వాధ్యక్షురాలు సాయిసుధ పాలడుగు అన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రతిబిం బించేలా తొలిసారిగా అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో అట్లతద్దె పండుగను ప్రవాసాంధ్రులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వాసులు బతు కమ్మ పండగను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రవాసాంధ్రులు అట్లతద్దెను అదేస్థాయిలో నిర్వహించారు. ముగ్గులు, ఆటల పోటీలు, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం తది తర సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహిం చారు. విజేతలుగా నిలిచివారికి బహుమతులు అందజేశారు. ఎంతో భక్తిశ్రద్ధలతో ఉమాగౌరీ వ్రతం వేడుకగా చేశారు. పెద్దఎత్తన సాంస్కృతి కార్యక్ర మాలు నిర్వహించారు.



ఈ సందర్భంగా సాయిసుధ పాలడుగు మాట్లా డుతూ.. రాష్ట్రంలో కాలక్రమేణ అట్లతద్దె కను మరుగుఅవుతోంది. ఆనాటి పండుగలు, వేడుకల పట్ల శ్రద్ధ చూపడం లేదు. ఆ పండుగలు అంతరించిపోకుండా భవిష్యత్ తరాలకు వాటి ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన అవసరం ఉంది. అమెరికాలో ఉన్న పిల్లలు, మహిళలు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొనడం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు.



సుధ కొండపు మాట్లాడుతూ.. ఈ పండుగ సందర్భంగా ఆనవాయితీగా వస్తున్న ఉయ్యాల ఏర్పాటు చేసి వాయినాలు పంపిణీ చేశామని తెలిపారు. ఉత్సాహంగా మెహందీ కార్యక్రమంలో పాల్గొని గోరింటాకు పెట్టుకున్నారని తెలిపారు. సాంస్కృతి కార్యక్రమాలను నవ్య ఆలపాటి, సుష్మ అమృతలూరి సమన్వయపరిచారు. ఈ వేడుకలకు వెయ్యి మందికి పైగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో అనిత మన్నవ, తనూజ యలమంచిలి, శ్రీదివ్య సోమ, గీత చిలకపాటి, ఇందు చలసాని, శిరీష నర్రా, అపర్ణ ఆలపాటి, శ్వేత కావూరి, శాంతి పారుపల్లి, ఫణి గాయత్రి, సరిత ముల్పూరి, మల్లి నన్నపనేని తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 23, అక్టోబర్ 2024

## 'బఘీర'కి ప్రశాంత్ నీల్ యూనివర్సల్ అప్పీల్ ఉండే స్టోరీ : శ్రీమురళి

ఉగ్రమ్ ఫేమ్ రోరింగ్ స్టార్ శ్రీమురళి ఎక్సయిటింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బఘీర'తో అలరించబోతున్నారు. ప్రశాంత్ నీల్ ఈ చిత్రానికి కథ అందించారు. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హెూంబలే ఫిలింస్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. రుక్మిణి వసంత్, ప్రకాష్ రాజ్ అచ్యుత్ కుమార్, గరుడ రామ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. పలు బ్లాక్‌బస్టర్‌లను విజయవంతంగా డిస్ట్రిబ్యూషన్ చేసిన టాలీవుడ్ టాప్ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో బఘీర విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో శ్రీమురళి విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



**'బఘీర' ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది?**

ప్రశాంత్ నీల్ ఫస్ట్ స్టోరీ ఇచ్చారు. నన్ను ఈ స్టోరీ చేయమని చెప్పారు. ఆయన అంటే నాకు చాలా ఇష్టం. నా కెరీర్ లో ఉగ్రం లాంటి ఒక గొప్ప సినిమా ఇచ్చారు. ఉగ్రం సినిమా సమయంలో మేము చాలా క్లోజ్ అయ్యాం. హెూంబలే ఫిలింస్ ప్రొడ్యూస్ చేస్తామని ముందుకు వచ్చారు. అలా ఈ ప్రాజెక్టు మొదలైంది.

**తెలుగు చాలా చక్కగా మాట్లాడుతున్నారు?**

మా అత్తగారిది నెల్లూరు. ఇంట్లో వైఫ్, అత్తగారు తెలుగు మాట్లాడుతారు. అలా వచ్చింది (నవ్వుతూ).

**ఈ క్యారెక్టర్ కోసం మూడేళ్లు జిమ్ ట్రైనింగ్ తీసుకున్నారని విన్నాం?**

అవునండి. క్యారెక్టర్ అలాంటిది. నేను నిజానికి ఫుడ్ లవర్‌ని. చికెన్, మటన్, రైస్ అన్ని ఇష్టంగా తింటాను. బిర్యాని అంటే పిచ్చి. కానీ ఈ మూడేళ్లు చాలా కష్టంగా గడిచింది. చాలా స్ట్రిక్ డైట్ చేశాను. లిక్విడ్ డైట్ చేశాను. అది చాలా ఛాలెంజ్. నా కెరీర్లో ఇది వెరీ డేరింగ్, అండ్ ఛాలెంజింగ్ క్యారెక్టర్. క్యారెక్టర్ డిమాండ్ ప్రకారం చాలా డెడికేటెడ్ గా వర్క్ చేశాను. ఈ మూడేళ్లలో నాలో చాలా మార్పులు వచ్చాయి.

**డైరెక్టర్ డాక్టర్ సూరి గురించి?**

ప్రశాంత్ నీల్ స్టోరీ ఇచ్చారు. డైరెక్టర్ సూరి100% కథని అద్భుతంగా స్క్రీన్ మీదకు తీసుకొచ్చారు. ఈ స్టోరీని, ఐడియాని అద్భుతంగా ఎలలైజ్ చేశారు. ఈ స్క్రిప్ట్ కి ఏం కావాలో అవన్నీ అద్భుతంగా ఎగ్జిక్యూట్ చేశారు. ఇది లార్జర్ దెన్ లైఫ్ క్యారెక్టర్. యూనివర్సల్ అప్పీల్ ఉన్న కంటెంట్. డైరెక్టర్ గారు నా నుండి చాలా మంచి పెర్ఫార్మన్స్ ని రాబట్టుకున్నారు. పర్సనల్ గా ఇది నాకు చాలా ఫేవరెట్ క్యారెక్టర్. సూరి గారి లాంటి బ్రిలియంట్ టెక్నీషియన్ తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్.

**ప్రశాంత్ నీల్ సపోర్టు ఎలా ఉండేది?**

నాకు ప్రశాంత్ నీల్ సపోర్టు ఎప్పుడు ఉంటుంది. టీంలో అందరం డిస్కస్ చేసుకునేవాళ్ళు. ప్రశాంత్ నీల్ కి గ్రేట్ విజన్ ఉంది. నన్ను ఆయన చూసే పర్సెపెక్టివ్ డిఫరెంట్. ఆయన నన్ను చాలా బలంగా నమ్మారు. ఈ సినిమా విషయంలో నాదొక సిన్సియర్ రిక్వెస్ట్, సినిమాకి బ్లాంక్ మైండ్ తో రండి. నన్ను ఒక న్యూ బోర్న్ యాక్టర్ గానే చూసి బ్లెస్స్ చేయమని కోరుతున్నాను. ఉగ్రం, బఘీర కంప్లీట్ డిఫరెంట్ ఫిలిమ్స్. ప్రతి ఒక్కరిలో హీరో ఉంటారు. ఆ హీరో ఎప్పుడు బయటకు వస్తాడో తెలియదు. 'బఘీర' సినిమా చూసి బయటకు వస్తున్నప్పుడు ప్రేక్షకులు కూడా 'బఘీర'లా ఫీల్ అవుతారని నమ్ముకున్నాను. తప్పకుండా అందరూ వచ్చి సినిమా చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా కి మంచి కథ కుదిరింది. క్యారెక్టర్స్ అన్నీ చాలా అద్భుతంగా ఉంటాయి. ప్రతి ఎలిమెంట్ ఆడియన్ కనెక్ట్ అవుతుంది.

## హ్యాపీ బర్త్ డే వన్ అండ్ ఓన్లీ ఇండియన్ సూపర్ స్టార్‌ప్రభాస్...

ఈ ఒక్క పేరు బాక్సాఫీస్ తారకమంత్రమై పాన్ వరల్డ్ అంతటా మార్మోగుతోంది. టాలీవుడ్ లో హీరోలు పేరు తెచ్చుకోవడం చూస్తుంటాం కానీ టాలీవుడ్ కే పేరు తెచ్చిన స్టార్ హీరో ప్రభాస్. ఆయన నెంబర్ వన్ ఇండియన్ సూపర్ స్టార్ అని చెప్పేందుకు మాటలు కాదు ఆయన క్రియేట్ చేస్తున్న నెంబర్స్, రికార్డ్స్ తిరుగులేని నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రభాస్ సినిమాల బాక్సాఫీస్ నెంబర్స్ ట్రేడ్ పరంగా ఒక స్కేలింగ్ అయితే ప్రభాస్ సినిమా వస్తుందంటే పిల్లల నుంచి పెద్దల దాకా థియేటర్స్ కు వెళ్లడం ఒక ఫినామినా. ఎప్పుడో ఒకసారి సినిమా చూస్తాం అనే మలి వయసు పెద్దలు కూడా ప్రభాస్ సినిమాకు థియేటర్స్ కు కదలడం ఆయన ఒక యూనివర్సల్ యాక్సెప్టెన్సీ ఉన్న స్టార్ అని తెలియజేస్తుంటుంది. అందుకే బాక్సాఫీస్ దగ్గర డే 1 రికార్డ్స్, ఫస్ట్ వీక్ రికార్డ్స్, వరల్డ్ వైడ్ హయ్యెస్ట్ గ్రాస్, రికార్డ్ స్థాయి ఓవర్సీస్ కలెక్షన్స్ సాధ్యమవుతున్నాయి.

ప్రభాస్ చుట్టూ ఉన్న పాజిటివ్ వైబ్స్ ప్రేక్షకుల్ని ఇంతలా ఆకర్షిస్తున్నాయని అనుకోవచ్చు. సలార్ లో ప్రభాస్ హ్యూజ్ యాక్షన్ సీన్స్ చేసినప్పుడు ఆ కటౌట్ కు కొన్ని కొన్ని నమ్మేయాలి డ్యూడ్ అనుకున్నారు ఆడియెన్స్. అదీ స్క్రీన్ ప్రెజెన్స్ లో ప్రభాస్ కున్న ఛరిష్మా. బాహుబలి నుంచి పాన్ ఇండియా జైత్రయాత్ర మొదలుపెట్టిన ప్రభాస్ ఆ తర్వాత సాహెూ, సలార్, కల్కి 2898ఎడి సినిమాలతో దిగ్విజయంగా వరుస బ్లాక్ బస్టర్స్ అందుకుంటున్నాడు. వెయ్యి కోట్ల రూపాయల గ్రాస్ రీజనల్ స్టార్స్ కే కాదు ఎంతోమంది బాలీవుడ్ స్టార్స్ కు కూడా ఒక నెరవేరని కల, సాధ్యం కాని ఫీట్. కానీ ప్రభాస్ అలవోకగా బాహుబలి 2, కల్కి 2898 ఎడి సినిమాలతో రెండు సార్లు థౌసండ్ క్రోర్ గ్రాస్ మూవీస్ చేశాడు. బాహుబలి 2 డే 1, 200 కోట్ల రూపాయలు వసూళు చేయడం ట్రేడ్ వర్గాలను అవాక్కయ్యేలా చేసింది. ఈ సినిమా కోసం ప్రభాస్ వెయ్యి రోజుల శ్రమ కలెక్షన్స్ రూపంలో రిజల్ట్ ఇచ్చింది. కల్కి 2898 ఏడి మూవీ 1100 కోట్ల రూపాయల గ్లోబల్ గ్రాస్ కలెక్షన్స్ చేయడం ప్రభాస్ రీసెంట్ గా క్రియేట్ చేసిన ఒక సెన్సేషన్. ప్రభాస్ బిగ్ హీరోనే కాదు బిగ్ టికెట్ హీరో అని ఈ బ్లాక్ బస్టర్స్ ప్రూవ్ చేస్తున్నాయి.


ప్రభాస్ సినిమా అంటే ప్రొడ్యూసర్స్, ట్రేడ్ సెక్టార్ లో ఒక గట్టి నమ్మకం ఏర్పడింది. ఆయన సినిమాల మీద ఎంతైనా ఖర్చు పెట్టొచ్చు, ఆ పెట్టుబడికి ప్రభాస్ స్టార్ డమ్, బాక్సాఫీస్ స్టామినానే పూచీ. అందుకే వందల కోట్ల రూపాయలతో బడ్జెట్ తో ప్రభాస్ భారీ పాన్ ఇండియా సినిమాలు నిర్మిస్తున్నాయి ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌసెస్. మారుతి డైరెక్షన్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ది రాజా సాబ్, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హెూంబలే ఫిలింస్ నిర్మిస్తున్న సలార్ 2, సందీప్ వంగా దర్శకత్వంలో టీ సిరీస్ నిర్మిస్తున్న స్పిరిట్, హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న సినిమా...ప్రభాస్ చేస్తున్న హ్యూజ్ ప్రాజెక్ట్స్. వీటిలో ది రాజా సాబ్ వచ్చే ఏడాది ఏప్రిల్ 10న థియేటర్స్ లోకి రాబోతోంది. మిగతా మూవీస్ చిత్రీకరణలో వివిధ దశల్లో ఉన్నాయి.

ప్రభాస్ స్టార్ గానే కాదు వ్యక్తిగానూ అంతే గొప్పవారు. తనను ఇంత పెద్ద స్టార్ ను చేసిన అభిమానులు, ప్రేక్షకులంటే ఆయనకు ఎంతో ప్రేమ. అందుకే సొసైటీలో ఏ విపత్తు జరిగినా ప్రభాస్ ముందుగా స్పందిస్తుంటారు. మిగతా స్టార్స్ కంటే రెట్టింపు డొనేట్ చేస్తుంటారు. ఈ ఏడాది కేరళలో వనయాడ్ విలయానికి విపత్తు సాయంగా తన వంతు 2 కోట్ల రూపాయలు ఇచ్చారు ప్రభాస్, అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితుల సహాయార్థం 2 కోట్ల రూపాయలు విరాళం అందించారు. అజాతశత్రువు అనే పాత మాటకు డార్లింగ్ అనే కొత్త అర్థాన్నిచ్చారు ప్రభాస్. ప్రభాస్ స్టార్ డమ్, ఛరిష్మా తో పాటు ఈ మంచితనం ఆయనకు టెక్కలి నుంచి టోక్యో దాకా అభిమానులను సంపాదించి పెట్టింది. రెబెల్ ఫ్యాన్స్ అంతా ఈ రోజు ప్రభాస్ బర్త్ డేను ఘనంగా జరుపుకుంటున్నారు. మనమూ వన్ అండ్ ఓన్లీ ఇండియన్ సూపర్ స్టార్ ప్రభాస్ కు హ్యాపీ బర్త్ డే చెప్పేద్దాం.



## "ధూం ధాం" టీజర్ రిలీజ్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. నవంబర్ 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో స్టార్ డైరెక్టర్ మారుతి "ధూం ధాం" సినిమా టీజర్ రిలీజ్ చేశారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో టీజర్ చాలా బాగుందని చెప్పిన మారుతి, మూవీ టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు. హీరో హీరోయిన్లు చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ లవ్ స్టోరీతో "ధూం ధాం" సినిమా టీజర్ ప్రారంభమైంది. ఈ లవ్ స్టోరీతో పాటు తండ్రీ కొడుకుల మధ్య ఎమోషనల్ బాండింగ్ ఈ సినిమాలో చూపించబోతున్నట్లు టీజర్ తో తెలుస్తోంది. చేతన్ కృష్ణ చేసిన విలేజ్ యాక్షన్ సీక్వెన్స్ ఆకట్టుకుంటోంది.





## రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో 'పొట్టేల్'

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ లో సాహిత్ మోతూ?రి డైరెక్ట్ చేస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా 'పొట్టేల్'. ఈ చిత్రంలో అజయ్ పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. శేఖర్ చంద్ర అందించిన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. 'పొట్టేల్' అక్టోబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. ఈ కథ విన్నాను. చిన్న కథ చేసుకున్నానని సాహిత్ చెప్పాడు. కథ విన్నాక..ఇది చిన్న కథ కాదు చాలా పెద్ద కథ అనిపించింది. నేను సినిమా చూశాను. చాలా బాగా నచ్చింది. రెండు పాటలు చాలా బాగా నచ్చాయి. ట్రైలర్ కూడా చాలా బాగుంది. అజయ్ గారు సినిమా అంతా భయపెట్టించి వదిలారు. యువ, అనన్య, నోయల్ జీవ అందరు సూపర్ గా యాక్టింగ్ చేశారు. సాహిత్ ఇంత అద్భుతంగా తీస్తాడని ఎక్స్పెక్ట్ చేయలేదు. సాహిత్ చిన్న కథ అన్నాడు కానీ నాకు చాలా పెద్ద బడ్జెట్ కనిపించింది. ఎలా తీస్తాడు అనుకున్నాను. ప్రొడ్యూసర్స్ చాలా ప్యాషన్ తో సినిమా తీశారు. సినిమా చాలా బాగుంది. మీ అందరికీ నచ్చుతుంది. న్యూ కైండ్ ఆఫ్ ట్రీట్మెంట్. ఇటీవల యంగ్ డైరెక్టర్లు ఎవరూ ఇలా పూర్తిస్థాయి రూరల్ బ్యాక్ డ్రాప్ సినిమా చేయలేదనుకుంటున్నా. ఆ బ్యాక్‌డ్రాప్‌లో 'రంగస్థలం' తర్వాత నేను చూసిన సినిమా ఇదే. అందరికీ ఆల్ ది బెస్ట్. దిస్ ఫిలిం విత్ బిగ్ హార్ట్. అక్టోబర్ 25న ప్లీజ్ కం అండ్ వాచ్. చిన్న సినిమాని అందరూ ఎంకరేజ్ చేయండి థాంక్యూ' అన్నారు.

## 'కాఫీ విత్ ఏ కిల్లర్' అప్‌డేట్ ఇచ్చిన సెవెన్ హిల్స్

ప్రముఖ నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్, తన పుట్టిన రోజు సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ, "గతంలో నేను తీసిన బట్టల రామస్వామి బయోపిక్, అందరి బంధువయా సినిమాలు నాకు మంచి పేరుని తీసుకొచ్చాయి. కోవిడ్ టైం లో కూడా బట్టల రామస్వామి బయోపిక్ ని ప్రజలు ఆదరించారు. అలాగే రిలీజ్ కి రెడీ గా ఉన్న, కాఫీ విత్ ఏ కిల్లర్, సోలో బాయ్ సినిమాలు మిమ్మల్ని త్వరలోనే అలరిస్తాయి. క్రైం థ్రిల్లర్ గా రానున్న కాఫీ విత్ ఏ కిల్లర్ సినిమా ని ఆర్పీ పట్నాయక్ డైరెక్ట్ చేసారు. జీరో టూ హీరో జోనర్ లో సోలో బాయ్ సినిమా రెడీ అయింది." అని తెలిపారు.

అంతే కాకుండా, "కంటెంట్ ఉంటె, సినిమాని తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. నా గత సినిమాల మాదిరిగానే, డెఫినిట్ గా ఈ రెండు సినిమాలు డిఫరెంట్ జోనర్స్ లో చేసాము. సోలో బాయ్ సినిమా ద్వారా నవీన్ కుమార్ అనే కొత్త దర్శకుడిని పరిచయం చేస్తున్నాం. ఈ సినిమా కూడా ప్రేక్షకులని అలరిస్తుందని కోరుకుంటున్నాను," అన్నారు సెవెన్ హిల్స్ సతీష్.

సోలో బాయ్ సినిమా గురించి మాట్లాడుతూ, "సినిమా విడుదల ప్లాన్ చేస్తుంటే మా హీరో గౌతమ్ కృష్ణ కి బిగ్ బాస్ అవకాశం వచ్చింది.

అతను మళ్ళీ రాగానే, రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాము. సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్‌పై సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ నిర్మాతగా పి. నవీన్ కుమార్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇప్పటికే ఈ సినిమా గ్లిమ్స్ కి పాటలకి మంచి రెస్పాన్స్ వచ్చింది" అన్నారు సెవెన్ హిల్స్ సతీష్.



## తారా స్థాయికి తారక్

టాలీవుడ్‌లో సుదీర్ఘ కాలంగా మినిమమ్ హిట్టు కొడుతూ సత్తా చాటుతోన్న హీరో యంగ్ టైగర్ ఎన్టీఆర్. అప్పుడెప్పుడో వచ్చిన 'టెంపర్' నుంచి ఇటీవల విడుదలైన 'దేవర' వరకూ ఏకధాటిగా మంచి విజయాలను అందుకున్న అతడు.. పాన్ ఇండియా స్టార్‌గా మారడంతో పాటు తన మార్కెట్‌ను భారీగా పెంచుకున్నాడు. ఈ జోష్‌లోనే మరిన్ని సినిమాలను చేయడానికి రెడీ అవుతున్నాడు. బీభత్సమైన ఫామ్‌తో దూసుకెళ్తోన్న జూనియర్ ఎన్టీఆర్.. ఇప్పుడు బాలీవుడ్‌లో నేరుగా 'వార్ 2' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఇందులో అతడు స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటున్నాడు. స్పై యూనివర్శ్ నుంచి వచ్చి సక్సెస్ అయిన 'వార్' మూవీకి ఇది సీక్వెల్‌గా రాబోతుంది. అయాన్ ముఖర్జీ రూపొందిస్తోన్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలోనే ఉన్నాయని చెప్పాలి. ఇండియాలోనే బడా స్టార్లుగా వెలుగొందుతోన్న ఇద్దరు హీరోలు కలిసి నటిస్తోన్న 'వార్ 2' మూవీకి సంబంధించిన ప్రధానమైన షూటింగ్‌ను కొద్దిరోజుల క్రితమే మొదలు పెట్టేశారు. హృతిక్ రోషన్ గతంలోనే ఈ సినిమా షూట్‌లో పాల్గొనగా.. ఎన్టీఆర్ ఇటీవలే ఓ షెడ్యూల్ పూర్తి చేసుకున్నాడు. అంతేకాదు, మళ్లీ చిత్రీకరణ కోసం రెండు రోజుల క్రితమే ముంబైకి చేరుకున్నాడు. 'వార్ 2' సినిమాకు సంబంధించిన షూటింగ్ అంధేరిలో స్టార్ట్ కానుంది. ఇందులో జూనియర్ ఎన్టీఆర్‌పై ఓ క్రేజీ యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నట్లు తాజాగా తెలిసింది. ఈ ఫైట్ సీన్‌లో అతడు ఏకంగా 40 మందితో ఫైటింగ్ చేస్తున్నాడట. ఇందుకోసం హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ వర్క్ చేస్తున్నట్లు సమాచారం.

ఫుల్ లెంగ్త్ యాక్షన్ జోనర్‌లో రూపొందుతోన్న 'వార్ 2' మూవీలో ఇప్పుడు జరుగుతున్న ఫైట్ సీన్ హైలైట్‌గా ఉండబోతుందట. ఇది ఎన్టీఆర్ క్యారెక్టర్‌ను హై రేంజ్‌కు తీసుకు వెళ్లేలా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం అయాన్ ముఖర్జీ స్పెషల్‌గా ప్లాన్ చేశాడని అంటున్నారు. మొత్తానికి 'వార్ 2'తో ఎన్టీఆర్ ఇండియన్ సూపర్ స్టార్‌గా మరింత ఎత్తుకు ఎదగడం ఖాయం అనిపిస్తోంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144